ANN తెలుగు

Follow: @ANNTELUGU

14-11-2024

# మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 301 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/9316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ఝార్ఖండ్‌లో తొలి విడత ప్రశాంతం

ఝార్ఖండ్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 43 నియోజక వర్గాల్లో 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సాయంత్రం 5 గంటలకు వరకు 64.86 శాతం ఓటింగ్ నమోదైనట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్, టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తదితర ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

వివరాలు 2లో

### అత్యంత శక్తిమంతుడు ప్రధాని మోదీ

- రెండవ స్థానంలో మోహన్ భాగవత్
- తర్వాతి స్థానంలో అమిత్‌షా
- 4వ స్థానంలో రాహుల్ గాంధీ
- ముఖ్యమంత్రుల్లో ఫస్ట్ ప్లేస్ చంద్రబాబుదే

02



### కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు

- వారి ఆగడాలు సాగనివ్వం
- తెలంగాణ నూతన ఆర్ఓఆర్ చట్టం దేశానికే రోల్ మోడల్
- గాంధీభవన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

02




### బతుకమ్మ కుంటలో కూల్చివేతలు చేపట్టబోం

- అపోహలు, ఆందోళనలు అక్కర్లేదు
- అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

02





### తెలంగాణకు రాష్ట్రపతి ముర్ము

ఈనెల 21, 22 తేదీలలో పర్యటన

హైదరాబాద్, మహా : తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ఈ నెల 21, 22వ తేదీల్లో ఉండనుంది. శీతాకాల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన చేపట్టనున్నారు. రాష్ట్రపతి హైదరాబాద్‌లో పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో పోలీస్ శాఖ, హోంశాఖ, ఆర్ అండ్ బీ శాఖ, అగ్నిమాపక శాఖలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష చేపట్టారు.



### చంద్రబాబుకు దమ్ముంటే నన్ను ఎమ్మెల్యేగా తొలగించాలి

: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

సోషల్ మీడియా పేరుతో ఎవరెవరినో కాకుండా తనను అరెస్ట్ చేయాలని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం సవాల్ విసిరారు. అంతేకాకుండా తనను ఎమ్మెల్యేగా కూడా తొలగించాలని ఛాలెంజ్ చేశారు.హామీలు ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు మీద 420 కేసు ఎందుకు పెట్టకూడదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు

**బంగారం ధరలు**

| | |
|---|---|
| 24 క్యారెట్ | 79,360 |
| 22 క్యారెట్ | 72,750 |
| సిల్వర్ (కేజీ) | 94,000 |

**స్టాక్ మార్కెట్**

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 79,486.32 |
| నిఫ్టీ ↗ | 24,148.20 |

**ఈరోజు చికెన్ ధరలు**

1 కేజీ రిటైల్ ధర ₹

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

హోల్ సేల్ ధర ₹

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 160 | 200 | 210 |

**ఈరోజు గుడ్డు ధరలు**

| | 1 పీస్ ₹ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.55 | 166.5 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.55 | 166.5 |
| రిటైల్ గుడ్డు ధర | 5.88 | 176.49 |

లగచర్ల లడాయి

## కేటీఆర్ ఆదేశాలతోనే.. దాడికి

# వ్యూహరచన

### పట్నం నరేందర్‌రెడ్డి రిమాండ్ రిపోర్టులో సంచలనం

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

- మూడుగంటల పాటు విచారణ.. 14 రోజుల రిమాండ్
- అదనపు కలెక్టర్ లింగయ్య నాయక్, కడా అధికారి వెంకట్‌రెడ్డిపై హత్యాయత్నం
- కేసీఆర్.. బయటకొచ్చి సంజాయిషీ ఇవ్వు – డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫైర్
- అరెస్ట్‌లతో అణచివేయలేరు – మాజీమంత్రి కేటీఆర్
- కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు రికార్డింగ్ ఉంది: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసిన బీజేపీ ఎంపీలు
- లగచర్లలో పర్యటిస్తా.. దాడి తప్పే – ఎంపీ డీకే అరుణ



“ లగచర్ల తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. నిరసనల ముసుగులో కుట్రలు జరిగాయంటూ అధికారపక్షం తీవ్రంగా మండిపడుతోంది. మాజీ మంత్రి కేటీఆర్, ముఖ్యనేతల ఆదేశాలతోనే ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చేందుకు వ్యూహరచన చేశామని అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు.

- మహా, హైదరాబాద్



### కేసీఆర్.. మీకు బాధ్యత లేదా?

- ఫామ్ హౌజ్ నుండి బయటకు వచ్చి సంజాయిషీ ఇవ్వండి
- ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పనే
- తలకిందులుగా తపస్సుచేసినా ప్రభుత్వాన్ని ఏం చేయలేరు
- డిప్యూటీ సీఎం భట్టి

03



### కొడంగల్ నుంచే రేవంత్ భరతం పడతాం

- రాష్ట్రంలో తుగ్లక్ పాలన..
- అందుకే ఇలాంటి ఘటనలు
- సురేశ్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే
- మా కార్యకర్త అధికారులకు పద్ధతిగా చెప్తే తప్పా?: కేటీఆర్

03



### లగచర్లకు డీకే అరుణ.. అడ్డుకున్న పోలీసులు

- స్వల్ప ఉద్రిక్తత
- కలెక్టర్ ఆదేశాలతో అనుమతి
- బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందే: ఎంపీ

03



## సీఎంకు మహా సవాల్

కీలక బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ హైకమాండ్

- రేవంత్ కు మరాఠ్వాడాలోని 15 నియోజకవర్గాలు
- పొంగులేటికి నాందేడ్ బాధ్యతలు
- మరాఠ్వాడా రీజియన్‌కు ఇన్‌చార్జిగా ఉన్న ఉత్తమ్
- మరాఠ్వాడా మలుపే మహా గెలుపు
- ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట
- మెజారిటీ స్థానాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్
- మరాఠ్వాడా ప్రాంతంలో 46 నియోజకవర్గాలు
- ఐదురోజులు.. ఆ వైపే కీలకనేతల నజర్
- నార్త్ మహారాష్ట్రలో సీతక్క ప్రచారం

**హైదరాబాద్, మహా:** సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా దూకుడుగా ప్రత్యర్థులపై విరుచుకుపడి సంచలన ఫలితాలు సాధించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ హైకమాండ్ కీలక బాధ్యత పెట్టింది. కాంగ్రెస్ కు అత్యంత కీలకమైన మరాఠ్వాడా రీజియన్ లో 15 నియోజకవర్గాల గెలుపు బాధ్యతలను అధిష్టానం సీఎం రేవంత్ కు అప్పగించింది. గేమ్ ఛేంజర్ గా పేరున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై గురుతర బాధ్యత ఉంచింది.

మిగతా 2లో


## సైబర్ నేరగాళ్ల కోసం స్పెషల్ ఆపరేషన్..

### 48 మంది అరెస్ట్

- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ వెల్లడి

**హైదరాబాద్, మహా:** సైబర్ నేరగాళ్లను పట్టుకోవడం కోసం స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. ఆ క్రమంలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి.. విచారిస్తే...డొంకంతా కదిలిందన్నారు. దీంతో సైబర్ నేరాల్లో ప్రమేయమున్న 48 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు.

మిగతా 2లో



## ప్రియురాలిని 22 ముక్కలుగా నరికి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దారుణం

03

## అభివృద్ధికి అడ్డుపడుతున్నారు

డబ్బులతో దాడులు చేయిస్తున్నారు

- సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి
- యువత విజ్ఞతగా వ్యవహరించాలని పిలుపు
- రైతులను ఒప్పించి మెప్పించి భూములను సేకరిస్తాం

**కొడంగల్, మహా :** నియోజకవర్గంలోని లగుచర్లలో జరిగిన ఘటన దురదృష్టకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు, కొండగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. 50 సంవత్సరాలుగా వెనకబడిన కొండగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి పరితపిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి కాకుండా ఆ పార్టీ నేతలంతా శాయశక్తులా పని చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది చిల్లర, మల్లర మూకలను రప్పించి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. నియోజకవర్గాన్ని ఇప్పుడు అభివృద్ధి చేసుకోకపోతే జీవితంలో ఎప్పటికీ అభివృద్ధి చేసుకోలేమన్నారు.



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై జరిగిన దాడిలో ఎంత మంది ఉన్నారో వారందరిపై విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

మిగతా 2లో

### జీ-20 సదస్సుకు ప్రధాని మోదీ

మూడు దేశాలలో పీఎం పర్యటన షెడ్యూల్ ఖరారు

**మహా, న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ 3 దేశాల పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 16నుంచి 21వ తేదీ వరకు నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. తొలుత ప్రధాని మోదీ నైజీరియాకు వెళ్లనున్నారు.

మిగతా 2లో

### కర్నాటక సర్కారును కూలగొట్టే కుట్ర

ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల ఆఫర్.. సిద్దరామయ్య సంచలన ఆరోపణ

మహా, బెంగుళూరు: కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి బీజేపీ విఫలయత్నం చేసిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక్కొక్కరికి రూ.50 కోట్లు చొప్పున మొత్తం 50 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు బీజేపీ లంచం ఇవ్వజూపిందని ఆయన ఆరోపించారు. అయితే తమ ఎమ్మెల్యేలు ఎవరూ ఆ లంచం తీసుకోవడానికి అంగీకరించలేదని, అందుకే బీజేపీ తనపై తప్పుడు కేసులు బనాయిస్తోందని ఆయన అన్నారు.



# అత్యంత శక్తిమంతుడు ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, మహా :** దేశ రాజకీయాలలో అత్యంత శక్తివంతమైన నేతగా ప్రధాని నరేంద్రమోదీ మరోసారి నిలిచారు. ఇండియాటుడే నిర్వహించిన అభిప్రాయ సేకరణలో ఈ విషయం వెల్లడైంది. మోడీ తర్వాతి స్థానాల్లో ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్, హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఉన్నట్లు ఇండియా టుడే తెలిపింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోని అత్యంత శక్తిమంత నాయకుల్లో ఐదో స్థానంలో, ముఖ్యమంత్రుల్లో అగ్రస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. 2024లో దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులు, నాయకుల పనితీరు ఆధారంగా వారి శక్తిసామర్థ్యాలను అంచనా వేసింది. ప్రధాని మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికై 60 ఏళ్ల రికార్డును తిరగరాశారు. ఒకవైపు అమెరికాతో, మరోవైపు రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయెల్ అధినేతలతో ఏకకాలంలో స్నేహసంబంధాలు కొనసాగిస్తూ భారత ఆర్థిక వ్యవస్థను 4 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లారు అని విశ్లేషించింది.

**కళ్లు, చెవుల్లా అమిత్ షా**

రెండవ వ్యక్తిగా రాష్ట్రీయ. స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేత మోహన్ భగవత్ నిలువగా, కేంద్రంలో ప్రధాని మోదీ తర్వాత అత్యంత శక్తిమంతుడిగా పేరొందిన అమిత్‌షా, ఈ జాబితాలో దేశంలో మూడో శక్తిమంత నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రధానమంత్రికి కళ్లు, చెవుల్లా పని చేస్తున్నారు. కేంద్రం తీసుకొనే ప్రతీ నిర్ణయం ఈయన ఆమోదం తర్వాతే ముందుకెళ్తోంది. వరుసగా రెండు ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష హోదా కోల్పోయిన కాంగ్రెస్‌పార్టీకి ఆ హోదాను తిరిగి తెచ్చిన నాయకుడిగా రాహుల్‌గాంధీ గుర్తింపు పొందారు.

**సీఎంలలో మేటి బాబు**

దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యంత శక్తిమంతుడిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తింపు పొందారు. 2019 ఎన్నికల్లో ఓటమితో రాష్ట్రంలో అధికారం కోల్పోయి, జైలుకెళ్లినా 2024 ఎన్నికల్లో ఫీనిక్స్ పక్షిలా ఎగిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బలమైన పట్టు సాధించారు. సొంతంగా 16 మంది లోక్‌సభ సభ్యులు, కూటమి పార్టీలతో కలిపి రాష్ట్రంలో 21 మంది ఎంపీలను గెలిపించుకొని ఎన్డీఏలో టీడీపీని రెండో పెద్ద పార్టీగా నిలపగలిగారు. దేశంలో ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రుల్లో అత్యంత సీనియర్‌గా ఉన్న చంద్రబాబు, రాష్ట్ర పరిపాలనపైనా తనదైన ముద్రచూపుతూ ముందుకెళ్తున్నారు. తర్వాతి స్థానాల్లో బిహార్ సీఎం నీతీశ్ కుమార్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, తమిళనాడు సీఎం స్టాలిన్, బెంగాల్ సీఎం మమతాబెనర్జీ తదితరులున్నారుని ఆ సంస్థ పేర్కొంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు

## వారి ఆగడాలు సాగనివ్వం

- తెలంగాణ నూతన ఆర్ఓఆర్ చట్టం దేశానికే రోల్ మోడల్
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ మాట నిలుపుకుంది
- ఇందిరమ్మ రాజ్యంలో తొండి ఉండదు
- గాంధీభవన్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ముఖాముఖి కార్యక్రమానికి భారీగా హాజరైన ప్రజలు



**హైదరాబాద్, మహా:** వికారాబాద్ కలెక్టర్, అధికారులపై దాడి ఘటన వెనుక ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి త్వరలోనే మీడియా ముందుకు తీసుకువస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కొంతమంది కుట్రలు చేస్తున్నారని, అలాంటి వారి ఆగడాలు ఏమాత్రం సాగవని మంత్రి హెచ్చరించారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో నిర్వహించిన మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో పొంగులేటి పాల్గొన్నారు. ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి పొంగులేటికి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు.

**జైల్లో పెట్టి ధర్నాలు చేస్తారా?**

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. " కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటా నిలబెట్టుకుంది. ప్రతిపక్షాలు ధర్నాలు, నిరసనలు చేయాల్సిన అవసరం లేదు. అధికారంలో ఉన్నప్పుడు అన్నదాతలను జైళ్లలో పెట్టినవారు ఇప్పుడు పచ్చ కండువా వేసుకుని వారి వద్దకే వెళ్లి మద్దతు ఇస్తున్నామని చెబుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతన్నలను జైళ్లలో పెట్టి ఇప్పుడు ధర్నాలు, నిరాహార దీక్షలు, పోరాటాలు అంటూ వారిని మోసం చేస్తున్నారు. ధరణి చట్టంతో అనేక ఇబ్బందులు పడ్డామని రైతులు, భూ యజమానులు చెప్పిన విషయం గుర్తు లేదా? ఇందిరమ్మ ఇళ్లు అంటే ఇందిరమ్మ రాజ్యం. అర్హులైన ప్రతి పేదవాడికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించాం. ఇవాళ అత్యధికంగా వాటికి సంబంధించిన అర్జీలే వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్‌ల ఆశ పెట్టి గత పదేళ్లపాటు ఎన్నికల్లో గెలిచింది. కానీ వాటిని ఇంతవరకూ కట్టించలేదు.

**వారికే రూ.5లక్షలు ఇస్తాం..**

తెలంగాణ పేద ప్రజలకు 24 లక్షల ఇళ్లు కట్టిస్తామని మేము చెప్పాం. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది. లబ్ధిదారులు నాలుగు వందల చదరపు అడుగుల ఇల్లు కట్టుకోవాల్సి ఉంటుంది. మొదటి విడతలో స్థలం ఉన్నవారికి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇస్తుంది. విడతల వారీగా రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తాం. ఇంటిని మహిళా యజమాని పేరిట ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యం. అసెంబ్లీ సాక్షిగా దేశానికే రోల్ మోడల్‌గా ఉండే కొత్త ఆర్ఓఆర్ చట్టం తీసుకువస్తాం. ధరణిని విదేశీ సంస్థలకు బీఆర్ఎస్ తాకట్టు పెట్టింది. దానిని నెల కిందటే విడిపించాం. త్వరలో ఉద్యోగాల నియామకాలకు ఇచ్చిన మాట ప్రకారం భర్తీ చేస్తాం.

**రుణమాఫీ పక్కా..**

రైతు రుణమాఫీ కింద రూ.2 లక్షల చొప్పున ఇంకా కొంత మంది రైతులకు అందించాల్సి ఉంది. ఇందిరమ్మ రాజ్యంలో తొండి ఆట ఆడం. మిగిలిన అర్హులైన ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుగు సాగుతున్నాం. రాష్ట్రంలో పండిన చివరి ధాన్యం గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. లగుచర్ల ఇష్యూలో కాస్త ఓపిక పడితే ఒక్కొక్కటిగా అన్ని విషయాలూ బయటకు వస్తాయి. దాడి వెనుక ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టప్రకారం శిక్షిస్తాం. ప్రతిపక్షం మాదిరిగా తొందర పడాల్సిన అవసరం లేదు" అని చెప్పారు.

# సీఎంకు మహా సవాల్



(మొదటి పేజీ తరువాయి)

గురువారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ప్రజా విజయోత్సవాల్లో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత నుండి తనకు అప్పగించిన నియోజకవర్గాలను పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే రెండుసార్లు మహా ప్రచారానికి వెళ్ళివచ్చిన సీఎంకు మరాఠాలు, ముస్లింలు, ఓబిసిలు అధికంగా ఉండే ప్రాంత బాధ్యతలు అప్పగించారు. గేమ్ ను డిసైడ్ చేసే చివరిఐదు రోజుల్లో రేవంత్ చాణక్యంపై అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే మరాత్వాడా రీజియన్ కు కాంగ్రెస్ అగ్రనేత ఉత్తమ్ కుమార్ రెడ్డిని అధిష్టానం ఇన్‌ఛార్జిగా నియమించగా.. గత కొద్దిరోజులుగా ఆయన అక్కడే మకాం వేశారు. కరువు పీడిత ప్రాంతం బీడ్, లాతూర్, ఛత్రపతి శంభాజీనగర్, నాందేడ్, జాల్నా, హింగోలి, ధారశివ్ , పర్భాని జిల్లాల్లో 46 అసెంబ్లీ స్థానాలను కలిపి మరాత్వాడా రీజియన్ గా పిలుస్తారు. ఈ ప్రాంతంలో ముస్లింలతో పాటు మరాఠాలు, ఓబిసిలు గణనీయమైన సంఖ్యలో ఉన్నందున, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మరాత్వాడాలో మరాఠా , OBC కన్సాలిడేషన్ కీలకంగా మారింది. తెలంగాణలో చేపట్టిన బిసి కులగణన కూడా ఇక్కడ తురుపుముక్క అవుతుందని కాంగ్రెస్ హైకామాండ్ ఆలోచిస్తోంది. ఇటీవల కులగణన ప్రారంభానికి ముందు జరిగిన సదస్సుకు హాజరైన రాహుల్ గాంధీ తర్వాత ట్విట్టర్ వేదికగా ప్రధాని మోడీకి సవాల్ కూడా చేశారు.

**పొంగులేటికి నాందేడ్ బాధ్యతలు**

రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నాందేడ్ జిల్లా బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో, మరత్వాడాలోని 46 స్థానాలకు గాను బీజేపీ, ఉమ్మడి శివ సేన కలిసి 28 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్, ఎన్సీపీలు 8 చొప్పున గెలుచుకున్నాయి. ఇపుడు రాజకీయం ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు గేమ్ ఛేంజర్లుగా అధిష్టానం వద్ద పేరుండగా, మహారాష్ట్రను ప్రతిష్టాత్మంగా భావిస్తూ అస్త్రాలన్నీ వినియోగిస్తోంది.

**సీతక్క సుడిగాలి పర్యటనలు**

నార్త్ మహారాష్ట్రలో మంత్రి సీతక్క గత కొద్దిరోజులుగా ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. అక్కడే మకాం వేసి పదిరోజులకు పైగా నార్త్ మహారాష్ట్ర నియోజకవర్గాల్లో సీతక్క పర్యటించింది. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎఐసిసి ప్రధానకార్యదర్శి మాణిక్ రావు ఠాక్రే పోటీచేస్తున్న డిక్రీస్ నియోజకవర్గానికి ఇన్ ఛార్జిగా ఉన్నారు. పలుమార్లు ఆ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. ఎంపీలు మల్లురవి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు కూడా బాధ్యతలు అప్పగించగా.. కాంగ్రెస్ గెలుపుకోసం పనిచేస్తున్నారు.

## బతుకమ్మ కుంటలో కూల్చివేతలు చేపట్టబోం

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**హైదరాబాద్, మహా :** బతుకమ్మ కుంటలో ఇకపై కూల్చివేతలు చేపట్టబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. బుధవారం నాడు అంబర్ పేటలో పర్యటించిన ఆయన... బతుకమ్మ కుంటను సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. హైడ్రాపై అపోహలు, ఆందోళనలు అక్కర్లేదని హామీ ఇచ్చారు. ఆక్రమించిన స్థలంలో ఉన్న నివాసాలను కూల్చబోమని చెప్పారు. ఖాళీగా ఉన్న ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. స్థానికులతో బతుకమ్మ కుంట పునరుద్ధరణపై ఆయన చర్చించారు. 1962 నాటి రికార్డుల ప్రకారం బతుకమ్మ కుంట 16.13 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని, కాలక్రమంలో ఆక్రమణలకు గురై ప్రస్తుతం 5.15 ఎకరాలు మిగిలిందని చెప్పారు. ఈ విషయంలో స్థానికులు విజ్ఞప్తి చేయడంతో బతుకమ్మ కుంట ఆక్రమణల తొలగింపు, పునరుద్ధరణ చర్యలు చేపట్టామని హైడ్రా చీఫ్ పేర్కొన్నారు. అయితే, ఆక్రమించిన స్థలంలో ఉన్నప్పటికీ నివాస సముదాయాల జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మరోవైపు హైడ్రాపై జరుగుతున్న అసత్య ప్రచారంపైనా రంగనాథ్ స్పందించారు. హైడ్రా ఎఫెక్టుతో నగరంలో రిజిస్ట్రేషన్లు పడిపోయాయని జరుగుతున్న ప్రచారం అంతా వట్టిదేనని కొట్టిపారేశారు. రిజిస్ట్రేషన్లు పెరిగాయని చెప్పడానికి లెక్కలు కూడా ఉన్నాయని వివరించారు.

## ఝార్ఖండ్‌లో తొలి విడత ప్రశాంతం



**మహా:** ఝార్ఖండ్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 43 నియోజక వర్గాల్లో 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సాయంత్రం 5 గంటలకు వరకు 64.86 శాతం ఓటింగ్ నమోదైనట్టు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్, టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తదితర ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**బరిలో ఉన్న ప్రముఖులు వీరే!**

ఝార్ఖండ్‌లో మొదటి విడత పోలింగ్ ముగిసింది. ఝార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలు ఉండగా తొలివిడతలో భాగంగా 43 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 950 పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం నాలుగు గంటలకే పోలింగ్ ముగియగా, మిగిలిన చోట్ల 5 గంటలకు ఓటింగ్ ముగిసింది. తొలి విడతలో 683 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. పోలింగ్ కోసం 15,344 కేంద్రాలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. తొలి విడత బరిలో ఉన్న అభ్యర్థుల్లో మాజీ సీఎం చంపయీ సోరెన్, కాంగ్రెస్ నేత బన్నా గుప్తా, మాజీ సీఎం మధు కోడా సతీమణి గీతా కోడా ఉన్నారు.

**వయనాడ్లో 60.79 శాతం పోలింగ్**

దేశమంతా ఎంతో ఆసక్తిగా చూసిన కేరళలోని వయోనాడ్ ఉపఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల వరకు 60.79 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది. ఈ వయనాడ్ లోక్సభ స్థానం నుంచి యూడీఎఫ్ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పోటీ చేస్తున్నారు. ఇంతకు ముందు ఇక్కడ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరుసగా రెండు సార్లు ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. రాయ్ బరేలీ స్థానాన్ని ఉంచుకుని, వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేసిన నేపథ్యంలో ఇక్కడ ఉపఎన్నిక వచ్చింది. ఇప్పుడు తన సోదరుని స్థానంలో ప్రియాంక గాంధీ పోటీ చేశారు.

## జీ-20 సదస్సుకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ నెల 16, 17వ తేదీల్లో అక్కడ పర్యటించనున్నారు. ఆ తరువాత జీ20 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ బ్రెజిల్‌కు పయనమవుతారు. ఈ నెల 18, 19వ తేదీల్లో బ్రెజిల్లో పర్యటించనున్నారు. "జీ20 సదస్సు సందర్భంగా వివిధ ప్రపంచ అంశాలపై భారత్ వైఖరిని ప్రధాని మోడీ చాటిచెబుతారు. 'జీ20 ఢిల్లీ డిక్లరేషన్', వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌ల ఫలితాలను కూడా విశ్లేషించనున్నారు" అని విదేశాంగశాఖ తెలిపింది. సదస్సు సందర్భంగా పలువురు నేతలతోనూ మోడీ భేటీ కానున్నట్లు సమాచారం.


## సైబర్ నేరగాళ్ల కోసం స్పెషల్ ఆపరేషన్..

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో అత్యధిక శాతం మంది విద్యావంతులేనని ఆమె చెప్పారు. దేశవ్యాప్తంగా 2,194 కేసుల్లో వీరి పాత్ర ఉందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శిఖా గోయల్ మాట్లాడుతూ.. బాధితుల నుండి సుమారు రూ. 8 కోట్లు కొల్లగొట్టడానికి సైబర్ నేరగాళ్లకు వీరు సహకరించారన్నారు. అరెస్టయిన వారిలో 38 మంది మ్యూల్ ఖాతాదారులు ఉన్నారని.. అలాగే 10 మంది ఏజెంట్లు సైతం ఉన్నారని వివరించారు. ఏజెంట్లు ఆధార్, పాన్ కార్డు తీసుకుని ఖాతాలు ఓపెన్ చేస్తారని చెప్పారు. ఈ మ్యూల్ అకౌంట్ హోల్డర్లలంతా తెలంగాణతో పాటు దేశంలో సైతం పలు కేసుల్లో చిక్కుకున్నారని వివరించారు.ఈ 48 మందిలో క్యాబ్ డ్రైవర్లతోపాటు చిన్న వ్యాపారులు సైతం ఉన్నారన్నారు.

# నేతలకు బిగుస్తున్న ఫోన్ తీగలు

- ఇప్పటికే నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు
- త్వరలో మరికొంత మందికి..
- ఏ క్షణమైనా స్వదేశానికి రానున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు
- ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు ముమ్మరం



**మహా, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసు ఆసక్తికర మలుపులు తిరుగుతోంది. ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల చుట్టూ ఈ వ్యవహారం నడుస్తోంది. తాజాగా ఈ కేసులో ఈ రెండు జిల్లాలకు చెందిన నలుగురు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలుస్తోంది. అందులో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కూడా ఉన్నారు. ఈ కేసులో భాగంగా గురువారం విచారణకు హాజరు కానున్నారు లింగయ్య. ఫోరెన్సిక్ రిపోర్ట్ నివేదిక ఆధారంగా పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో నిందితులతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పలుమార్లు మాట్లాడారు. త్వరలో మరికొంత మంది రాజకీయ నేతలకు పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారని సమాచారం.

**ఏ క్షణమైనా స్వదేశానికి..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించేందుకు పోలీసులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ఈ మేరకు ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీస్ చేరవేశారని వినిపిస్తోంది. ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ రద్దుకు సంబంధించి విదేశాంగ శాఖకు కూడా సమాచారం అందజేశారట. ఆయన్ను ఏ క్షణమైనా స్వదేశానికి రప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభాకర్ రావును విచారిస్తే ఈ కేసులో కీలక పురోగతి ఉండే ఛాన్స్ ఉంది. అందుకే ఆ దిశగా పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

**బిగుస్తున్న ఉచ్చు**

రాష్ట్రాన్ని కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు అధికారులకే పరిమితం అవుతుందని అనుకున్నారు. కానీ ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకూ నోటీసులు జారీ అవడం ప్రకంపనలు రేపుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మునుగోడు ఉపఎన్నిక టైమ్‌లో విపరీతంగా ఫోన్ ట్యాపింగ్ చేశారని, గత సర్కారు దీనిపై బాగానే ఆధారపడిందని వినికిడి. అందుకే ఆ జిల్లా నేతల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది. జిల్లాకు చెందిన చిరుమర్తి లింగయ్యతో పాటు మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి (భువనగిరి), బొల్లం మల్లయ్య యాదవ్ (కోదాడ)కు కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారని సమాచారం. వీరిలో తొలుత చిరుమర్తికి నోటీసులు ఇచ్చారని తెలుస్తోంది.

## అభివృద్ధికి అడ్డుపడుతున్నారు



(మొదటి పేజీ తరువాయి)

ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు కోల్పోతున్న రైతులు పరిహారం కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్ లేదా తమకు చెప్పుకోవాలని కోరారు. అల్లరి మూకలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే నష్టపోయేది కొడంగల్ ప్రజలేనని ఆయన ఉద్ఘాటించారు. ఇప్పుడు వచ్చిన అవకాశం మళ్ళీ మళ్ళీ రాదని తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు, నరేందర్ రెడ్డిలు అమాయక యువతను మద్యానికి బానిసలుగా చేశారని, డబ్బుల ఆశ చూపి వారిని రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి యువకులు మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రైతులను ఒప్పించి, మెప్పించి, వాళ్ల అంగీకారంతో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని తిరుపతి రెడ్డి తేల్చి చెప్పారు.





# తన్మయ్ శతకం, హైదరాబాద్ 244/5

## ఆంధ్రాతో రంజీ సమరం

**మహా, హైదరాబాద్:** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో బుధవారం ఆంధ్రాతో ప్రారంభమైన రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్‌బి మ్యాచ్‌లో హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హైదరాబాద్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు తన్మయ్ అగర్వాల్, అభిరథ్ రెడ్డిలు జట్టుకు శుభారంభం అందించారు. అభిరథ్, తన్మయ్ సమన్వయంతో ఆడుతూ ఇన్నింగ్స్‌ను కుదుటపరిచారు. ఇద్దరు పూర్తిగా డిఫెన్స్‌కే పరిమితమయ్యారు. దీంతో స్కోరు చాలా నెమ్మదిగా సాగింది. ఓపెనర్ల వికెట్‌ను తీయడానికి ఆంధ్రా బౌలర్లు చాలా సేపటి వరకు వేచి చూడక తప్పలేదు. పూర్తిగా ఆత్మరక్షణతో బ్యాటింగ్ చేసిన అభిరథ్ 114 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ క్రమంలో తొలి వికెట్‌కు 91 పరుగులు జోడించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన రోహిత్ రాయుడు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. తొలి రెండు వికెట్లను త్రిపురాణా విజయ్ పడగొట్టాడు. మరోవైపు ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ అద్భుత బ్యాటింగ్‌తో హైదరాబాద్‌ను ఆదుకున్నాడు. అతనికి కొడిమేల హిమతేజా అండగా నిలిచాడు. ధాటిగా ఆడిన హిమతేజా 54 బంతుల్లో ఏడు ఫోర్లతో 36 పరుగులు సాధించాడు. కెప్టెన్ రాహుల్ సింగ్ ఒక పరుగు మాత్రమే చేసి ఔటయ్యాడు. నితేష్‌రెడ్డి (22), వికెట్ కీపర్ రాహుల్ రాదేష్ 22 (నాటౌట్) మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచారు. ఇక అద్భుత ఇన్నింగ్స్‌తో అలరించిన తన్మయ్ అగర్వాల్ 240 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్స్‌తో 124 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. ఆంధ్రా బౌలర్లలో విజయ్ మూడు వికెట్లను పడగొట్టాడు.

# కేటీఆర్ ఆదేశాలతోనే.. దాడికి వ్యూహారచన

**మహా, హైదరాబాద్:** లగచర్ల తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. నిరసనల ముసుగులో కుట్రలు జరిగాయంటూ అధికారపక్షం తీవ్రంగా మండిపడుతోంది. మాజీ మంత్రి కేటీఆర్, ముఖ్యనేతల ఆదేశాలతోనే ప్రభుత్వ ప్రతిష్ట దిగజార్చేందుకు వ్యూహరచన చేశామని అరెస్ట్ అయిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్ లో పోలీసులు పేర్కొన్నారు. కుట్రకు సూత్రధారిగా మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డిని ఎ1గా చేర్చి బుధవారం అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరచగా, 14రోజుల రిమాండ్ విధించింది. ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజార్చేందుకు కేటీఆర్ సహా పార్టీ ఇతర నేతల ఆదేశాలతో వ్యూహ రచన జరిపామని పట్నం నరేందర్‌రెడ్డి చెప్పినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. ఇందులో భాగంగానే ప్రధాన నిందితుడు సురేశ్‌తో తరచూ ఫోన్ మాట్లాడినట్లు అంగీకరించారని వివరించారు. సాయంత్రం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి ఈనెల 27వరకు 14 రోజుల రిమాండ్ విధించారు. అంతకుముందు వికారాబాద్ పోలీస్ శిక్షణ కేంద్రంలో 3 గంటల పాటు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ నారాయణ రెడ్డి విచారించారు. నరేందర్ రెడ్డి అరెస్టుపై బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనల దృష్ట్యా వికారాబాద్ శిక్షణా కేంద్రం నుంచి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పరిగి పోలీస్‌స్టేషన్లో మరింత సమాచారం సేకరించిన అనంతరం కొడంగల్‌కు భారీ బందోస్తు మధ్య నరేందర్ రెడ్డిని తీసుకెళ్లారు. అక్కడి ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరుపరిచారు. లగచర్ల దాడి కేసులో పోలీసులు ఇప్పటి వరకు 21మందిని అరెస్టు చేశారు.



**రిమాండ్ రిపోర్ట్ లో సంచలనాలు**

లగచర్ల ఘటనపై రిమాండ్ రిపోర్టులో పోలీసుల కీలక అంశాలు వెల్లడించారు. ఇప్పటి వరకు 16 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించిన పోలీసులు అభిప్రాయ సేకరణ కోసం వచ్చిన కలెక్టర్ సహా ఇతర అధికారులపై కొందరు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడ్డారని తెలిపారు. అదనపు కలెక్టర్ లింగయ్య నాయక్, కడా అధికారి వెంకట్‌రెడ్డిపై హత్యాయత్నం చేశారన్నారు. సురేష్ అనే వ్యక్తి అధికారులను గ్రామంలోకి తీసుకువెళ్లాడన్న పోలీసులు ఇదే సమయంలో వారిపై దాడి సహా వాహనాలపై రాళ్లు విసిరి ధ్వంసం చేశారన్నారు. ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించిన పోలీసులు, దాడిలో ఉపయోగించిన రాళ్లు, కర్రలు స్వాధీనం చేసుకున్నామన్నారు. రిమాండ్ రిపోర్టులో 46మందిని నిందితులుగా పేర్కొన్నారు. దాడిలో పాల్గొన్న వారిలో 19 మందికి భూమే లేదని ఐజీ సత్యనారాయణ తెలిపారు.

మరోవైపు నరేందర్ రెడ్డి అరెస్టును గులాబీ నేతలు ఖండించారు. పట్నం నరేందర్ రెడ్డి నివాసంలో ఆయన భార్య శృతి, మిగతా కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు.

**అరెస్ట్ లతో అణచివేయలేరు - కేటీఆర్**

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్పై దాడి కేసులో బీఆర్ఎస్ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డి అరెస్టుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కనీసం కుటుంబానికి సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా, ఎలా తీసుకెళ్తారని అధికారులను ఆయన నిలదీశారు. హైదరాబాద్లోని పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. కిడ్నాపర్లలా వచ్చి తీసుకెళ్లే దానిని అరెస్ట్ అంటారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఆగమవుతున్నారని, రైతుల ఆక్రందనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ లతో అణచివేయలేరన్నారు.

**కేటీఆర్ తో మాట్లాడిన రికార్డు ఉంది- కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు**

లగచర్ల ఘటన సమయంలో నిందితుడు సురేశ్‌తో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి 42 సార్లు మాట్లాడినట్లుగా తెలిసిందని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడినట్లు కూడా ఫోన్ రికార్డింగ్ ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన వెనుక ఎంత పెద్దవాళ్లు ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి మీడియాతో మాట్లాడుతూ... దాడులకు దిగిన వారికి మద్దతిస్తామని బీఆర్ఎస్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# కేసీఆర్.. మీకు బాధ్యత లేదా?

## భగ్గుమన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మహా :** అధికారులపై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా? కేసీఆర్ , కేటీఆర్ , హరీశ్ రావు తలకిందులుగా తపస్సు చేసినా ఈ ప్రభుత్వాన్ని అస్థిరపరచలేరు. కేసీఆర్ .. మీకు బాధ్యత లేదా? బయటకు వచ్చి సంజాయిషీ ఇవ్వండి. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిని వదిలే ప్రసక్తే లేదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సచివాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యమ సమయంలో ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలు కోల్పోయేలా చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు వారి స్వార్థం కోసం అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కావాలని బిఆర్ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డుకుంటున్నదని, ప్రభుత్వాన్ని అస్థిరపరచాలన్న కుట్రతోనే కలెక్టర్ పై దాడికి బిఆర్ఎస్ ప్రేరేపించిందని మండిపడ్డారు. వ్యవసాయం తో పాటు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తే తప్ప ప్రపంచంతో పోటీ పడలేమని, బాగా వెనుకబడిన




కొడంగల్ ను అభివృద్ధి చేయాలని భావించి సీఎం రేవంత్ రెడ్డి అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. భూ సేకరణ జరిగే క్రమంలో రైతులకు కొంత ఇబ్బంది ఉంటుందన్నారు. అసలు భూమి లేని ఎస్సి,ఎస్టీ, బీసీలు భూమి కోల్పోతే ఇబ్బంది ఉంటుందని, కానీ వారికి నష్ట పరిహారం కింద వారికి ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తామన్నారు. బీఆర్ ఎస్ నేతలు పథకం ప్రకారం అమాయక ప్రజలను కలెక్టర్, ఆర్డీవో పై కి రెచ్చగొట్టారు.. రాష్ట్రంలో పరిశ్రమలు రాకూడదని కోరుకొంటున్నారా.. చట్టాన్ని అమలు చేయడం లో అత్యంత ప్రజాస్వామ్య యుతంగా ఉంటాము. దాడి చేసిన వ్యక్తి మీ పార్టీనే అని మీరు చెప్పారు..దాడి పై సంజాయిషీ ఎందుకు ఇవ్వడం లేదు. అధికారుల పై దాడులు చేయడం కరెక్టా మీరు బయటికి వచ్చి మాట్లాడండి కెసీఆర్. దాడి చేసిన వారి పై చట్ట పరమైన చర్యలు ఉంటాయి. బీఆర్ ఎస్ అధికారం కోల్పోయిన ప్రతి సారి ఎస్సి,ఎస్టీ ,బీసీ లు బలి కావాలా? ఉద్యమం సమయం లో పేద ప్రజలను రెచ్చ కొట్టారు. వారు చనిపోయారు. మీకు మాత్రం ఏమి కాలేదు. ప్రజలు మా పాలనను తిరస్కరించలేదు..జనాలు మా పాలనను స్వాగతం పలుకుతున్నారు. నిత్యం పేద ప్రజల కోసం పని చేసే వ్యక్తి ఆ కలెక్టర్. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారి మీద దాడి చేస్తారా.. సురేష్ అనే వ్యక్తి బీఆర్ఎస్ నాయకుల డైరెక్షన్ మేరకు నడిచాడు..దీని వెనుక ఎంత పెద్ద వ్యక్తి ఉన్న వారిని వదిలి పెట్టము.

### కేటీఆర్ అక్కడకు వెళ్లింది అందుకే...

కేటీఆర్.. ఢిల్లీకి ఎందుకు వెళ్లావ్? ఎవరికోసం వెళ్లావ్? ఎవరిని కలిశావ్? ఏం చేద్దామనుకుంటున్నావ్ అని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, విచారణకు గవర్నర్ నుంచి అనుమతి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రైతులను ఉద్ధరిస్తాన్న మీరు అక్కడ ఎందుకు పోటీ చేయడం లేదని నిలదీశారు. నిన్నటి వరకు బీజేపీతో పోరాటం చేశానని చెప్పుకున్న మీరు ఇప్పుడు మహారాష్ట్రలో బీజేపీకి ఓటు వేయాలని దేనికోసం పిలుపు ఇస్తున్నారన్నారు. ఢిల్లీలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందం కుదిరిందని ఆ ఒప్పందం కుదిరిన వెంటనే కేటీఆర్ బయటకు వచ్చి మహారాష్ట్రలో కాంగ్రెస్ కు ఓటు వేయొద్దంటూ చెబుతున్నారన్నారు. తమకు గవర్నర్ పట్ల నమ్మకం ఉందని ఫార్ములా ఈ రేస్ విచారణకు అనుమతి వస్తుందనే విశ్వాసం ఉందన్నారు. ఈ కేసులో చట్టప్రకారం ముందుకు వెళ్తామన్నారు.

లగచర్ల ఘటనలో అరెస్టైన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి

# 14 రోజుల రిమాండ్

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఉదయం అదుపులోకి తీసుకుని కొడంగల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై దాడి ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న సురేశ్తో పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడినట్లు తెలుస్తోంది. నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించారు. మణికొండలో నివాసం ఉంటున్న సురేశ్ ఘటన తర్వాత పరారీలో ఉన్నాడు. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. ఇప్పటికే లగచర్ల ఘటనలో 57 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, మంగళవారం రాత్రి 16 మందిని రిమాండ్‌కు తరలించారు. మరికొంత మందిని సైతం విచారిస్తున్నారు. సెల్‌ఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సూత్రధారుల వ్యవహారంలో కీలక సమాచారం సేకరించారు. మరోవైపు పట్నం నరేందర్ రెడ్డి అరెస్టును మాజీమంత్రులు కేటీఆర్, హరీశ్రావు, సబితాఇంద్రారెడ్డి ఖండిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు.


**ప్రియురాలిని 22 ముక్కలుగా నరికి..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

# దారుణం

**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** సమాజంలో సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. వివాహేతర సంబంధాలు ప్రాణాలు తీస్తున్న ఘటనలు నిత్యం మన కళ్లముందే జరుగుతున్నా అవి మాత్రం ఆగడం లేదు. పెళ్లి అయినవారు.. భాగస్వాములను కాదని.. మరో వ్యక్తితో వివాహేతర సంబంధాలు కలిగి ఉండటం.. కాపురాలనే కాకుండా కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా జరిగిన ఓ సంఘటన మరింత కలవరపాటుకు గురి చేస్తోంది. ఓ వ్యక్తికి పెళ్లి అయింది. భార్యతో కలిసి జీవిస్తున్నాడు. ఈ క్రమంలోనే మరో యువతితో సంబంధం పెట్టుకున్నాడు. అంతటితో ఆగకుండా ఆమెను ఇంటికి తీసుకువచ్చి సహజీవనం కూడా చేస్తున్నాడు. ఒకే ఇంట్లో అటు భార్య, ఇటు ప్రియురాలితో కలిసి ఆ వ్యక్తి సంసారం సాగించాడు. ఈ క్రమంలోనే ప్రియురాలితో గొడవలు ప్రారంభం అయ్యాయి. దీంతో విసిగిపోయిన ఆ వ్యక్తి ప్రియురాలిని అతి కిరాతకంగా హత్య చేశాడు. తర్వాత ఎవరికీ తెలియకుండా ప్రియురాలి శవాన్ని ముక్కలుగా చేసి తీసుకెళ్లి పత్తి చేనులో పాతిపెట్టాడు. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండాలో స్వాతి అనే యువతి హత్యకు గురైంది. స్వాతిని ఆమె ప్రియుడు వీరభద్రం చంపినట్లు తేలింది. మణుగూరు మండలం తోగ్గుడేనికి చెందిన స్వాతి (32) గత 6 ఏళ్లుగా వీరభద్రంతో సహజీవనం చేస్తోంది. అప్పటినుంచి మాచినేనిపేట తండాలోనే వీరభద్రం ఇంట్లోనే నివసిస్తోంది. అదే ఇంట్లో వీరభద్రం తన భార్యతో పాటు స్వాతితో కలిసి ఉంటున్నాడు. అయితే భార్య నుంచి ఎలాంటి అడ్డూ లేకపోయేసరికి వీరభద్రం, స్వాతి సంతోషంగానే ఉన్నారు. గత కొన్ని రోజుల నుంచి స్వాతి, వీరభద్రం మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. కుటుంబ తగాదాలు, ఆర్థిక లావాదేవీలతోపాటు వివిధ కేసుల్లో వీరభద్రం నిందితుడిగా ఉండటంతో వీరిద్దరి మధ్య మనస్పర్థలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తీవ్రంగా విసిగిపోయిన వీరభద్రం..



ఎలాగైనా స్వాతిని అడ్డుతొలగించుకోవాలని భావించాడు. దీంతో ఆమెను చంపేయాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగానే ఈనెల 9వ తేదీన తన ఇంట్లోనే స్వాతిని అతి దారుణంగా హత్య చేశాడు. ఆ తర్వాత స్వాతి మృతదేహాన్ని ముక్కలుగా చేసి మూట కట్టి సమీపంలోని తన పొలంలో ఉన్న పత్తి చేనులో గొయ్యి తీసి పాతిపెట్టాడు. అయితే స్వాతి చనిపోయిన విషయం 3 రోజుల తర్వాత తెలిసింది. దీంతో స్థానికులు పోలీసులు, అధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం డీఎస్పీ, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు స్వాతి మృతదేహాన్ని బయటికి తీసి పోస్ట్ మార్టం నిర్వహించారు. ఈ కేసులో ప్రస్తుతం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. గతంలో సింగరేణిలో ఉద్యోగం ఇప్పిస్తామని ఓ జంట దగ్గర నుండి రూ. 16 లక్షలు తీసుకున్నారు స్వాతి వీరభద్రం. కానీ ఉద్యోగం ఇప్పించడంలో విఫలమయ్యారు. ఉద్యోగం రాకపోవడంతో, మోసపోయామన్న బాధతో దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆ 16 లక్షల విషయంలో స్వాతి వీరభద్రంకు మధ్య విబేధాలు ఏర్పడ్డాయి. దీంతో స్వాతిని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని దారుణంగా హత్య చేసిన ప్రియుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

# కలెక్టర్‌పై దాడి ప్రజాస్వామ్యంపై దాడే

**అధికారులపై దాడులు చేసే స్థితికి బీఆర్ఎస్ పార్టీ దిగజారింది**

**కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు కేసిఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**రైతులను ఇబ్బందులు పెట్టే మిల్లర్లపై కఠిన చర్యలు**

**రైతులను ఇబ్బందులు పెడితే సహించం.. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి**



**నల్గొండ, మహా :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడి సంఘటనను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం నల్గొండలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ఐఏఎస్ అధికారిపై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం కలెక్టర్ ను పిలిపించి దాడికి పాల్పడ్డారని, ఇది దేశంలోనే ఘోరమైన సంఘటన అని అన్నారు. కాళేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ వంటి అవసరం లేని ప్రాజెక్టులకు భూసేకరణ జరిగినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలిగినా ప్రభుత్వాన్ని బ్రతిమిలాడారే తప్ప ఏ రోజు దాడులకు పాల్పడలేదని, అలాంటిది ఈరోజు ఒక జిల్లా కలెక్టర్ పైన దాడికి దిగడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, మేధావులంతా తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది దురదృష్టకరమైన సంఘటన, ఈ సంఘటన వెనక ఎంత పెద్దవారు ఉన్నా సరే క్షమించేది లేదని, ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తున్నామని, ఎంతటివారినైనా వదిలిపెట్టమన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఒక మంచి ఐఏఎస్ అధికారని, నక్సలైట్ ఏరియాలో గిరిజనులకు సేవలందించిన వ్యక్తిగా మంచి పేరు ఉందని,అలాంటి అధికారి పై ఇలా దాడి చేయడం సబబు కాదన్నారు. ఈ సంఘటనపై నివేదిక వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామన్నారు.

బీఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు దిగజారిపోతుందని చెప్పిన ఆయన అధికారం పోయి, కేసులు మీద పడుతుంటే తట్టుకోలేక ఫ్రస్ట్రేషన్ తో అధికారుల మీద దౌర్జన్యాలకు దిగే స్థాయికి వచ్చారని ఆయన మండిపడ్డారు. కలెక్టర్ ఇతర అధికారులపై దాడిచేసిన వారు ఎంతటివారైన చర్యలు తప్పవని చెప్పిన మంత్రి.. చట్టం తనపని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు. ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో మేం ప్రభుత్వాన్ని నడిపిస్తుంటే.. దాడులు చేసి ప్రజల్ని, ప్రభుత్వ యంత్రాగాన్ని భయభ్రంతులకు గురిచేసి పబ్బం గడుపుకోవాలని బీఆర్ఎస్ పార్టీ చూస్తుందని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ రౌడీలను పెంచి పోషిస్తూ..కలెక్టర్ల మీద దాడులకు పాల్పడటం వారి అప్రజాస్వామిక విధానాలకు తార్కాణమని ఆయన నిప్పులు చెరిగారు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ కలెక్టర్ మీద దాడి గురించి ఎందుకు మాట్లాడటం లేదని ఆయన నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు నియంతృత్వం - ప్రతిపక్షంలో ఉంటే రౌడీయిజం చేయడం వారి సూడో రాజకీయ భావజాలానికి నిదర్శనమని ఆయన నిప్పులు చెరిగారు. కేసిఆర్ బేషరతుగా క్షేమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపడతామని తేల్చిచెప్పారు. ఉద్యోగ సంఘాలందరూ కూడా ఇలాంటి సంఘటనలను ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

నల్గొం జిల్లాలోనే అత్యధికమంది టెలిఫోన్ ట్యాపింగ్ దొంగలున్నారని.. విచారణ పూర్తయితే వారు ఊచలు లెక్కించక తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రభాకర్ రావు బయటికొస్తే మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలందరి బాగోతాలు బయటపడతయని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో దాదాపు 70 శాతం మంది జైలు లోనే ఉన్నారన్న మంత్రి. ధరణి స్కామ్ ఈ నెల 29 కి అయిపోతుందని. ఎన్.ఐ.సి కంట్రోల్ కి పోతుంది. అందులో అమోయ్ కుమార్ తో పాటు ఇంకెంతమంది ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లు పోతారో తెలియదని ఆయన అన్నారు.

### కలెక్టర్ కార్యాలయ రివ్యూ

రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్స్ పైన ఎస్మా వంటి కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికి కొందరు మిల్లర్లు కావాలని రైతులను ఇబ్బందులకు గురి చేయడం పట్ల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నామమాత్రం 10% బ్యాంక్ గ్యారెంటీతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం మిల్లర్లతో చెప్పినా, మిల్లర్లు రైతులకు సహకరించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, అలాంటి వారిపై అవసరమైతే ఎస్మా కేసులు తప్పవని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేవలం 10 శాతం బ్యాంకు గ్యారెంటితో ప్రభుత్వం ధాన్యాన్ని మిల్లులకు కేటాయిస్తుందని, అంతేకాక మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అన్ని రకాల సహాయ, సహకారాలను మిల్లర్లకు అందిస్తున్నదని, అందువల్ల ప్రభుత్వం ఇస్తున్న చేయూతను దృష్టిలో ఉంచుకొని, మిల్లర్లు ముందుకు వచ్చి రైతులకు, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైస్ మిల్లర్స్ లోన్లు తీసుకోని రోడ్డుమీద పడే పరిస్థితి వస్తుందని.. ప్రభుత్వం సానుభూతి చూపిస్తుంటే, కొంతమంది మిల్లర్లు రైతులను సతాయిస్తున్నారని.. నల్గొండలో, మిర్యాలగూడలో రైతులను దోచుకునే ప్రయత్నం చేసి శ్రమదోపిడికి ఎవరు పాల్పడుతున్నారో వారి చిట్టా తీస్తున్నామని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ధాన్యాన్ని సకాలంలో కొని డబ్బులు చెల్లించి రైతులను గౌరవిస్తున్న మిల్లర్లను ప్రోత్సహిస్తామని తేల్చిచెప్పారు. వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, రైతులు కలవరపడొద్దన్నారు.

# దాడి చేసింది.. రైతులు కాదు

**లగచర్ల ఘటనపై.. కలెక్టర్ ప్రతీక్ జైన్ సంచలనం**

**దర్యాప్తు జరుగుతోంది... ఆందోళన వద్దు.. ఉద్యోగులతో మాట్లాడిన కలెక్టర్**

**వికారాబాద్, మహా :** లగచర్లలో తమ బృందంపై దాడి చేసింది రైతులు కాదని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బాంబు పేల్చారు. అధికారులపై దాడి ఘటన రాష్ట్రంలో సంచలనంగా సృష్టించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం లగచర్లలో ఫార్మా విలేజ్ కు సంబంధించి భూసేకరణకు సంబంధించి అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్ తో పాటు అధికారులపైన అక్కడ స్థానికులు దాడికి పాల్పడడంతో ఉద్రిక్తత చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. ఈ దాడి ఘటనను తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు దాడికి కారకులను గుర్తించే పనిని వేగం చేయాలని పోలీసు శాఖను ఆదేశించడం, డీజీపీ స్థాయి అధికారి ఘటనపై ఆరా తీయడం, దర్యాప్తును వేగం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై జరిగిన దాడిపై కలెక్టర్ పెన్ డౌన్ చేసిన ఉద్యోగులతో మాట్లాడుతూ, తనను ఎవరూ కొట్టలేదన్నారు. తనపై ఎవరూ దాడి చేయలేదని స్పష్టం చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్, మాట్లాడేందుకు గ్రామస్థులు పిలిచారని, అక్కడ తాము వారితో చర్చలు జరిపామని వెల్లడించారు. ఇంతలో అల్లరి మూకలు హడావుడి చేశారని తెలిపిన కలెక్టర్ ఇది రైతులు చేసిన పని కాదన్నారు. జరిగిన ఘటనపై దర్యాప్తు జరుగుతోందన్న కలెక్టర్ అంతా మన రైతులు, వాళ్ ఎళు మనవారు మన వాళ్ళు మనపై దాడి చేయరని కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోందని ఎవరూ ఆందోళన చేయవద్దని కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. అందరూ విధులు నిర్వర్తించాలని, ఆందోళన విరమించాలని సూచించారు.

**చార్జీషీట్ లో అనేక అంశాలు**

ఇదిలా ఉండగా, అధికారులపై దాడి ఘటనకు




సంబంధించి పోలీసులు రిమాండ్ రిపోర్ట్ లో పలు సంచలన విషయాలను పేర్కొన్నారు. గ్రామ శివార్లలోని బహిరంగ ప్రదేశంలో కలెక్టర్ ప్రజా దర్బార్ కు వెళ్తే గ్రామస్థులలో కొందరు గ్రామంలో పెట్టారని కోరారని,. గ్రామస్థుల కోరిన మేరకు కలెక్టర్, అధికారుల బృందం గ్రామంలోకి వెళ్తే వ్యూహాత్మకంగా దాడికి తెగబడ్డారని పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం గ్రామస్థులలో కొందరు రాళ్ళు, పొడవాటి కర్రలతో అధికారులపై దాడికి దిగారని పేర్కొన్నారు. గ్రామసంలో జరుగుతున్న పరిణామాన్ని వెంటనే పసిగట్టిన డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అధికారులందరినీ అక్కడి నుంచి పంపించే వేయడంతో ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. ఈ దాడిలో కొంత మంది అధికారులకు గాయాలయ్యాయని వివరించారు. ఈ ఘటన తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఒక్కరిని షాక్ కు గురిచేసిందని పేర్కొన్నారు. దాడి ఘటన ప్రభుత్వాధికారుల్లో మనోస్థైర్యం దెబ్బతీసేదిగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 46మందిని నిందితులుగా గుర్తించిన పోలీసులు ఇప్పటివరకు 16 మందిని అరెస్ట్ చేసినట్టు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అధికారులపై దాడికి దిగిన వారందరిపై హత్యాయత్నం నేరం కింద కేసులను నమోదు చేశారు.

### లగచర్లకు డీకే అరుణ.. అడ్డుకున్న పోలీసులు

**స్వల్ప ఉద్రిక్తత.. కలెక్టర్ ఆదేశాలతో అనుమతి**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందే: ఎంపీ**



**మహా, హైదరాబాద్:** బీజేపీ ఎంపీ డీకే అరుణ లగచర్ల పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. లగచర్ల వెళ్తుండగా పూడూరు మండలం మన్నెగూడ వద్ద పోలీసులు డీకే అరుణను అడ్డుకున్నారు. ఆమె కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్తుంటే అడ్డుకోవడమేంటని పోలీసులపై మండిపడ్డారు. దీంతో అక్కడి నుంచే వికారాబాద్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాలతో డీకే అరుణ ముందుకు వెళ్లేందుకు అనుమతించారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకొని లగచర్లలో అధికారులపై దాడి ఘటన గురించి కలెక్టర్ మాట్లాడారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఒక్కో ఏడాది ఒక్కోచోట

ఏటా ఒక సభ్య దేశం జీ20 సదస్సు నిర్వహణ బాధ్యతలను తీసుకుని.. ఏయే అంశాలపై చర్చించాలనే అజెండాను కూడా రూపొందిస్తుంది. 2022లో ఇండోనేషియా అధ్యక్ష బాధ్యతలు నిర్వహించగా.. శిఖరాగ్ర సదస్సు బాలిలో జరిగింది. 2023లో భారత్ ఈ సదస్సు ఢిల్లీలో నిర్వహించింది. ఈ ఏడాది బ్రెజిల్ లో జరగనుంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాత జరుగుతున్న ఈ సదస్సులో అంతర్జాతీయ పరిణామాలు కూడా చర్చకు రానున్నాయి.



# కీలక ఎజెండాతో జీ-20

### వాతావరణ సంక్షోభం.. ఆర్థిక సవాళ్ళపై చర్చ

**జీ-20 సదస్సుకు ప్రధాని మోడీ**

ఈ ఏడాది నిర్వహించే జీ20 సదస్సు ప్రపంచం ఎదుర్కొంటున్న కీలక సవాళ్ళపై చర్చించనుంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు. ప్రధాని మూడు దేశాల పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 16 నుంచి 21వ తేదీ వరకు నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. తొలుత ప్రధాని మోదీ నైజీరియాకు వెళ్లనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈ నెల 16, 17వ తేదీల్లో అక్కడ పర్యటించనున్నారు. ఆ తరువాత జీ20 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ బ్రెజిల్‌కు పయనమవుతారు. ఈ నెల 18, 19వ తేదీల్లో బ్రెజిల్లో పర్యటించనున్నారు. "జీ20 సదస్సు సందర్భంగా వివిధ ప్రపంచ అంశాలపై భారత్ వైఖరిని ప్రధాని మోడీ చాటిచెబుతారు. 'జీ20 ఢిల్లీ డిక్లరేషన్', వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌ల ఫలితాలను కూడా విశ్లేషించనున్నారు" అని విదేశాంగశాఖ తెలిపింది. సదస్సు సందర్భంగా పలువురు నేతలతోనూ మోడీ భేటీ కానున్నారు. బ్రెజిల్ సందర్శన ముగించుకుని 19వ తేదీన ప్రధాని గయానాకు వెళ్లనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు మొహమద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు 21వ తేదీ వరకు అధికారిక పర్యటన కొనసాగనుంది. 17 ఏళ్లలో నైజీరియాలో, 1968 తర్వాత గయానాలో పర్యటించనున్న తొలి భారత ప్రధాని మోడీనే కావడం విశేషం.

## ఇంతకీ జీ20 అంటే ఏంటి?

1997లో ఆసియాలో ఆర్థిక సంక్షోభం తలెత్తిన తర్వాత ప్రపంచంలో ఆర్థికంగా శక్తిమంతమైన దేశాలన్నీ కలిసి ఓ గ్రూపు ఏర్పాటు చేయాలని భావించాయి. దీంతో 1999 బెర్లిన్‌లో తొలిసారి జీ20 సదస్సును నిర్వహించారు. వాస్తవానికి జీ20కి ప్రధాన కార్యాలయం ఏమీ లేదు. ఏ దేశంలో సదస్సు నిర్వహిస్తారో ఆ దేశమే ఏర్పాట్లు చూసుకుంటుంది. ఆ దేశమే అధ్యక్షత వహిస్తుంది. ఈ అధ్యక్ష ఎన్నిక కోసం జీ20ని ఐదు గ్రూపులుగా విభజించారు. గ్రూపులు వారీగా అధ్యక్ష బాధ్యతలు అందుతాయి. ఆ గ్రూప్‌లో ఓటింగ్ నిర్వహించి ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో భారత్‌కు గత ఏడాది అవకాశం వచ్చింది. జీ20 అనేది 20 దేశాల కూటమి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ప్రణాళికలను చర్చించే వేదిక. ఆర్థిక వ్యవస్థ విషయంలో ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను జీ20 వేదికగా దేశాధినేతలు చర్చించి, పరిష్కారాలను కనుగునే ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ కూటమిలోని దేశాలు ప్రపంచ ఉత్పత్తిలో 85 శాతం, వాణిజ్యంలో 75 శాతం వాటా కలిగి ఉన్నాయి. ప్రపంచంలోని రెండొంతులు జనాభా ఈ దేశాల్లోనే ఉంది. అమెరికా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ ఆఫ్రికా, దక్షిణ కొరియా, తుర్కియే, యూకేతో పాటు స్పెయిన్ శాశ్వత అతిథిగా ఉంది. ఈ జీ20 దేశాల్లోని బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణ ఆఫ్రికాలు బ్రిక్స్ కూటమిగా ఏర్పడ్డాయి. ఇందులో అర్జెంటీనా, ఈజిప్ట్, ఇరాన్, ఇథియోపియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లు కొత్తగా చేరాయి.

## బ్రెజిల్‌లో కీలక ఎజెండా

2024 జి20 లీడర్స్ సమ్మిట్ నవంబర్ 18 ,19 తేదీలలో రియో డి జనీరోలోని మ్యూజియం ఆఫ్ మోడరన్ ఆర్ట్ లో జరుగుతుంది, ఇది ప్రపంచ పాలన యొక్క భవిష్యత్తు కోసం ఒక ప్రాథమిక చర్చకు వేదిక అవుతుంది. ఆకలికి వ్యతిరేకంగా పోరాటంలో మరింత ప్రభావవంతమైన ఫలితాలను సాధించడానికి దేశాలను సంఘటితం చేసి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు ఇందులో చర్చించనున్నారు" అని సదస్సు రాయబారి తెలిపారు. బ్రెజిల్ యొక్క జి20 ప్రెసిడెన్సీలో ప్రధాన అంశం అయిన ప్రపంచ పాలనా సంస్కరణ. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు , ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి ప్రధాన అంతర్జాతీయ సంస్థలను ఎలా ఆధునికీకరించాలో చర్చించడంతో పాటు సమకాలీన అంశాలపై సమర్థవంతమైన చర్చ నిర్వహించాలని ప్రతిపాదించారు. ప్రపంచం అనూహ్య వాతావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈనేపథ్యంలో దీనిపైనా సీరియస్ గా సదస్సులో చర్చించనున్నారు.

# వరి కొయ్యలను కాలిస్తే జరిగే అనర్థాలివే..

## రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు

వరి పంటను రైతులు గతంలో కొడవళ్లతో మొదళ్ల వరకు కోసేవారు. పశువుల పెంపకంపై కూడా రైతులు మక్కువ చూపేవారు. దీంతో వరి గడ్డిని కుప్పలుకుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వచేసేవారు. ప్రస్తుతం సాగు విధానంలో అనేక మార్పులొచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. హార్వెస్టింగ్ చేసే సమయంలో పైకి కోయడంతో కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు కొంత గడ్డిని కోసి తీసుకెళ్తున్నారు. మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారు. మళ్లీ దుక్కి దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరికొయ్యలతో పాటు గడ్డిని కూడా కాలబెడుతున్నారు. దీంతో అధిక నష్టాలు వచ్చే అవకాశమున్నదని, వరి కొయ్యలను తగులబెట్టొద్దని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణ కాలుష్యం ఏర్పడడంతోపాటు పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయి. సారవంతమైన భూమి దెబ్బతింటున్నది. రైతులు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే వరి కొయ్యల మిగులు అవశేషాలతో సిరులు సంపాదించవచ్చని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. వరి కోత అనంతరం ఉండే గడ్డిని పశువులకు వాడడం లేదా కంపోస్టుగా మార్చుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.



### కొయ్యలను కాల్చడంతో అనర్థాలు..

పొలంలో కొయ్యలను కాల్చడం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నదని శాస్త్రవేత్తలు, సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు అవగాహన లేమితో పంటకు ఎంతో మేలు చేసే కొయ్యలను భూమిలో కలియదున్నకుండా కాల్చివేసి భవిష్యత్ పంటలను నాశనం చేస్తున్నారని, వాతావరణాన్ని తీవ్రంగా కలుషితం చేస్తున్నారని చెబుతున్నారు. కొయ్యలను కాల్చివేసే క్రమంలో భూమి గట్టిపడుతున్నదని, పొలాన్ని కలియదున్నడం వీలుకాదని పేర్కొంటున్నారు. కొయ్యలను కాల్చివేయడంతో భూమిలో ఉన్న సూక్ష్మజీవులు, వానపాములు నాశనమవుతున్నాయని, దీంతో భూమి గుల్లగా మారే పరిస్థితి ఉందని చెబుతున్నారు. నాట్లు వేసిన వేర్లకు సరిగ్గా పోషకాలు చేరవని, పైరు పెరగదని వివరిస్తున్నారు. రైతులు ఎక్కువగా యూరియాను వినియోగించాల్సి వస్తున్నదని, కానీ దాన్ని స్వీకరించి వేర్లకు అందించే సూక్ష్మజీవులు అప్పటికే అంతరించిపోవడంతో ప్రయోజనం లేకుండా పోతున్నదని పేర్కొంటున్నారు. ఇదే సమయంలో యూరియాను అతిగా వాడడంతో భూమిలోకి చేరి భూగర్భ జలం విషతుల్యమవుతుందని, వాతావరణంలో అనేక మార్పులు కలుగుతాయని చెబుతున్నారు. కార్బన్ డై ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, హైడ్రో కార్బన్ గాలిలో కలిసి వాతావరణం, జీవకోటిపైన తీవ్ర ప్రభావం చూపుతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

### కలియదున్నితేనే లాభం..


"పంట కోసిన వెంటనే వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలి. దీంతో కొయ్యలు మట్టితో కప్పబడి కుళ్లే పక్రియ ప్రారంభమవుతుంది. తర్వాత సేంద్రియ ఎరువుగా మారుతుంది. వరి కొయ్యలను కలియదున్నడం, కుప్ప చేయడంతో నేలల్లో పగుళ్లు రాకపోవడం, తేమ ఆవిరి కావడం తగ్గి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది. కొయ్యలను కలియదున్ని వెంటనే కుళ్లి పోయేలా పొటాషియం చల్లితే సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. తదుపరి పంటకు పోషకాలు విపరీతంగా పెరుగుతాయి. రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.. వరి కొయ్యలు కాల్చకుండా కలియదున్నుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కలియ దున్నితే భూ సారం పెరుగుతుంది. భూమిలోని సూక్ష్మజీవులు నశించవు. పర్యావరణం దెబ్బతినదు. వరి కొయ్యలను కలియదున్నితే భూమికి కాంప్లెక్స్ ఎరువులతో సమానంగా సేంద్రియ ఎరువుగా పని చేస్తుంది. గ్రామాల్లో రైతులకు వరి కొయ్యల కాల్చివేతతో కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నాం.


## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:

editor@mahaadaily.com | whatsapp- 7436939999









### అట్టహాసంగా జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి

# బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణోత్సవం**

**హాజరైన కంది శ్రీనివాస రెడ్డి దంపతులు**

**మహా, ఆదిలాబాద్:** అదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ జైనథ్ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి తో పాటు ఆయన సతీమణి మౌనా శ్రీనివాస రెడ్డి పాల్గొని స్వామివారిని కళ్యాణం తిలకించి తరించారు. వేద పండితుల మంత్రో చ్చారణాల మధ్య స్వామి వారి కళ్యాణం వైభవంగా జరిగింది .భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి పులకించిపోయారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ దీప కాంతులతో ఆలయం ధగధగా మెరిసిపోయింది .భక్తుల భక్తి గీతాలతో జైనథ్ ఆలయ పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మికతతో పరవశించిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

## ఉద్యోగులపై దాడిని నిరసిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్త ధర్నాలు

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి పిలుపు**

**హైదరాబాద్, మహా :** వికారాబాద్ జిల్లాలో అధికారులపై జరిగిన దాడిని ఉద్యోగులే కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కూడా ఖండించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. అధికారం లేకనో, లేదా అధికారం కోసమో, లేదా ఉద్యోగులపై దాడికి ప్రేరేపించడం, చేయించడం సరైన చర్య కాదన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులందరూ రాష్ట్ర ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీలకు సమానమేనన్నారు. కానీ, అధికారులపై జరిగిన దాడిని మాత్రం ఖండించకపోగా, దాడికి పాల్పడిన వారిని పరామర్శించడం ప్రజాస్వామ్యానికే అవమానకరంగా మారే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పుడే కాదు, భవిష్యత్తులోనూ జరుగొద్దని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టుగా తెలిపారు. ఈ దాడి ఒకరిద్దరు అధికారులపై లేదా రెవెన్యూ శాఖాధికారులపై జరిగిన దాడిగా చూడటం లేదన్నారు. తెలంగాణలోని యావత్తు ఉద్యోగ లోకంపై జరిగిన దాడిగా భావిస్తున్నట్టుగా తెలిపారు. ఇదే అంశమై బుధవారం హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ అత్యవసర సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను ప్రకటించారు. 14.11.2024న రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ముందు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు, ధర్నాలు చేపట్టాలని లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్ర రాజధానిలోని హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్టుగా తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు జరిగే నిరసనలు, ధర్నా కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకత్వం పాల్గొనాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనలు, ధర్నా కార్యక్రమాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల , సీపీఎస్, అవుట్ సోర్సింగ్, ఉద్యోగులు, సంఘాలు, జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లచ్చిరెడ్డి పిలుపునిచ్చారు.

## బిసిలకు 42% రిజర్వేషన్ల కల్పించాలి

**బిసి డెడికేటెడ్ కమిషన్ కు వినతి పత్రం.. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ**



**ఇబ్రహీంపట్నం: మహా, నవంబర్ 13:** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో బీసీ డెడికేటెడ్ కమిషన్ ముందు స్థానిక సంస్థలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కమిషన్ ఛైర్మెన్ కు వినతిపత్రాలు అందించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కులగణన పై సలహాలు, సూచనల నిమిత్తం హియరింగ్ నిర్వహించిన్నారు. ఈ సంధర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ నేటికి అనేక మంది చేతి వృత్తిదారులైన మత్స్యకార్మికారులు, గొర్రెల మేకల పెంపకందారులు, రజకులు, వడ్డెర వృత్తిదారులు, క్షౌర వృత్తిదారులు, కమ్మరి, కుమ్మరి, సంచార జాతులు, మిన్న వృత్తిదారులు జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. చేతి వృత్తిదారులు నేటికి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఉన్నారని బిసిలకు 42% రిజర్వేషన్ల కల్పించాలని కోరారు. బిసిలలో ఎబిసిడి వర్గీకరణ ప్రకారం పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ వృత్తిదారులు తమ సమస్యలను పరిష్కరించాలని బిసి డెడికేటెడ్ కమిషన్ కు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు,మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అమీర్ పేట మల్లేష్, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేష్, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర సోషల్ మిడియా రాష్ట్ర కన్వీనర్ దేరంగుల రామకృష్ణ, రజక వృత్తిదారుల రాష్ట్ర నాయకులు సి.మల్లేష్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటి జిల్లా నాయకులు రావుల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోళ్లలో

## వేగం పెంచాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, నవంబర్ 13, మహా:** ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ కూసుమంచి మండలం పాలేరులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సరైన తేమ శాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. కేంద్ర పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని? రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువెళ్తున్నారా? ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతున్నదని ? అడిగి తెలుసుకున్నారు. చెత్త, తాలు లేకుండా, శుభ్రంగా ఆరబెట్టి తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు ధాన్యాన్ని 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

### సెక్రటరీ లేరు...

# స్పెషల్ ఆఫీసర్ రారు..!

**పంచాయతీ కార్యాలయానికి తాళం**




**కన్నాయిగూడెం, నవంబర్ 13, మహా:** స్పెషల్ ఆఫీసర్ రారు.. సెక్రటరీ లేక గ్రామపంచాయతీ తెరవడంలేదని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పంచాయితీకి తాళం వేసిన దృశ్యాన్ని ''మహా" రిపోర్టర్ కెమెరాకు చిక్కింది. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది కూడా సక్రమంగా పనిచేయడం లేదన్న ఆరోపణ బలంగా వినిపిస్తోంది. గ్రామంలో పారిశుధ్యం సక్రమంగా లేకపోవడం, వీధిలైట్లు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి కాలువలను సకాలంలో శుభ్రం చేయడం లేదు. దీంతో దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రజలు భయంతో నడవాల్సి వస్తోంది. కార్యదర్శి, ప్రత్యేక అధికారి లేక కార్యాలయం తెరవకపోవడంతో జనన మరియు మరణ ధృవీకరణ పత్రాలు కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీకి వివిధ పనుల నిమిత్తం వచ్చినా గ్రామ పంచాయతీ కార్యాలయం తాళం తీయకపోవడంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**సత్తుపల్లి ఉపరితల గనులను**

## సందర్శించిన సెక్యూరిటీ జీఎం



**సత్తుపల్లి, నవంబర్ 13, మహా:** మండల పరిధిలోని జలగం వెంగళరావు, కిష్టారం ఉపరితల గనులను సెక్యూరిటీ జి.ఎం. చందా లక్ష్మీనారాయణ బుధవారం సందర్శించారు. దీనిలో భాగంగా జే.వి.యర్ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్ జి.ఎంకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న ప్రదేశాలను తనిఖీ చేశారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సింగరేణి ఆస్తుల పరిరక్షణతోపాటు స్వీయ రక్షణ పాటించాలని తెలిపారు. సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సెక్యూరిటీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాస రావు, సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాసు, సీనియర్ ఇన్స్పెక్టర్ అజముద్దీన్, జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య, సీనియర్ సెక్యూరిటీ గార్డ్ కనకయ్య, రాంబాబు, సురా సురేష్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ నక్క శ్రీనివాస్, సాలి సురేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## సందర్శించిన ఎస్పీ రోహిత్ రాజు



**అశ్వరావుపేట, నవంబర్ 13, మహా:** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని గుంపెన గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్, చంద్రుగొండ ఎస్సై స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

**మీడియా సమావేశంలో డీఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు**



**ములుగు జిల్లా ప్రతినిధి, మహా:** ములుగు జిల్లా అటవీ ప్రాంతాన్ని కలిగి ఉందని, అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ముందుకు వెళ్తామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్.గోపాల్ రావు అన్నారు. ప్రైవేటు ఆస్పత్రులు, ల్యాబ్ ల నిర్వాహకులు, ఆర్ఎంపీలు నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. బుధవారం ములుగులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 89 సబ్ సెంటర్లు, 51 పల్లె దవాఖానాలు, 15ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, అవసరమైన సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటామన్నారు. సదుపాయాల కల్పన చేపడుతామని, స్టాఫ్ రిక్రూట్ మెంట్ సైతం చేపడుతామన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే మేడారం మినీ జాతరతోపాటు, 2026లో జరిగే మేడారం మహాజాతర సక్సెస్ కు కృషి చేస్తామన్నారు. ములుగు జిల్లా పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందిందని, పర్యాటకులు, వీఐపీల తాకిడీ ఉంటుందని, వారికి ఆరోగ్యపరమైన సేవలు అందిస్తామన్నారు. కొన్ని చోట్ల అనవసరమైన టెస్టులు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, తనిఖీలు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజల నుంచి తీసుకుంటున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించాలన్నారు. హోటళ్లలో సైతం ఫుడ్ సేఫ్టీపై తనిఖీలు నిర్వహిస్తామని డీఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రులలో డెలివరీలు పెంచుతామని, డెంగ్యూ, మలేరియా నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆదేశాలతో ప్రజలకు పూర్తిస్థాయి సేవలు అందించేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

### చిన్నరాయుగూడెంను

## పంచాయతీగా చేయాలి: బి. అయోధ్య



**మణుగూరు, నవంబర్ 13, మహా:** మణుగూరు మున్సిపాలిటీలో చిన్నరాయుగూడెంను పంచాయతీగా మార్చాలని, అప్పుడే గిరిజనులకు ఉపాధి అవకాశాలు అందుతాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. మంగళవారం సాయంత్రం సోందే కుటుంబరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బి అయోధ్య హాజరై మాట్లాడుతూ ఆనాడు గిరిజన గ్రామమైన రాయి గూడెం వచ్చేందుకు సరైన రోడ్డు నిర్మాణం లేకపోవడంతో కొల్లూలో నుండి నడిచేవారని, విద్యుత్ సౌకర్యం కూడా ఉండేదికాదని, ఆనాడు సీపీఐ పార్టీ నాయకత్వంలో ఈ గ్రామానికి రోడ్లు, విద్యుత్తు, స్కూలు ఇలా అనేక పథకాలతో గ్రామ అభివృద్ధికి కృషి చేశామని ఆ తర్వాత వచ్చినటువంటి పాలకులు ఈ గ్రామానికి ఏమి చేశారని వారు ప్రశ్నించారు. పూర్తి గిరిజన గ్రామమైన ఈ గ్రామాన్ని కనీసం పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు పూర్తిగా కురుస్తున్నాయని, రోడ్ల వెంట సరైన లైట్లు కూడా లేవని, రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని అన్నారు. లిఫ్ట్ వరకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతినే అస్తవ్యస్తంగా ఉందని అక్కడికి వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని అన్నారు. గ్రామం పూర్తిగా కుంటుపడిందని, గ్రామ అభివృద్ధి జరగాలన్న, గిరిజనులకు ఉపాధి హామీ కల్పించాలన్న మణుగూరు మున్సిపాలిటీ నుండి చిన్నరాయి గూడెంను విడదీసి పంచాయతీగా చేయాలన్నారు. అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని వారన్నారు. గిరిజన సొసైటీ ఏర్పాటు చేస్తే గిరిజనులకు గ్రామాల్లో ఉన్న అందరికీ ఉపాధి అవకాశం కలుగుతుందని, దీనికోసం అధికారులు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. వచ్చేనెల పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షులు సోందేకుటుంబరావు తదితరులు హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ ఎన్నికలో శాఖ కార్యదర్శిగా పరిశీక రామారావు 11 మందితో నూతన కమిటీ ఎన్నిక ఎన్నుకున్నారు.

### బాధితులకు బీఆర్ఎస్ నేతల

## సహాయం



**అశ్వారావుపేట, నవంబర్ 13, మహా:** ఆసుపాక గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమై నిర్వాసితులుగా మారిన పింగుల రాము కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్థిక మరియు సామాజిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువుల కిట్టును అందిస్తూ 2 కట్టల బియ్యం, వంట సామాగ్రి, దుప్పట్లు, బట్టలు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ను కేటాయించాలని వారు కోరారు. సాయం చేసిన బీఆర్ఎస్ నాయకుల సానుకూలతకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిర్రం వెంకటేశ్వరరావుతోపాటు కాసాని చంద్రమోహన్, లోకం సాంబశివరావు, నల్లపు రామారావు, ఉప్పల ప్రసాద్, ఉప్పల మురళీ, ముస్తఫా, బయ్య సత్యనారాయణ, దిడ్డి వీరబాబు, అచ్చే నాగేంద్రరావు, తల్లాడ వెంకటేశ్వరరావు, ఎస్.కె అటావల్ల, పాయం దుర్గారావు తదితరులు పాల్గొని, బాధిత కుటుంబానికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.





### విద్యార్థులకు

## ప్లేట్స్ పంపిణీ

**బోనకల్, నవంబర్ 13, మహా:** ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని వసతులతోపాటు నాణ్యమైన విద్య ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని భాగం ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ ఆర్ ఐ భాగం రాకేష్ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 54 మంది విద్యార్థులకు భాగం సేవా ఫౌండేషన్ తరపున బుధవారం ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీఓ రురావత్ రమాదేవి, ఎస్ఐ కె మధుబాబుల చేతుల మీదుగా విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలన్నారు. నిర్విరామంగా కొనసాగుతున్న భాగం సేవా ఫౌండేషన్ సేవలను అభినందించారు. అడిగినదే తడవుగా పాఠశాల చిన్నారులకు ప్లేట్స్ వితరణగా ఇచ్చిన ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ లక్ష్మి తిరుపతమ్మ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు రవి,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కారు - ఆటో ఢీ, ముగ్గురికి గాయాలు





**ములుగు జిల్లా ప్రతినిధి, మహా:** ములుగు జిల్లా కేంద్రంలో కారు, మినరల్ వాటర్ ట్యాంకర్ తో కూడిన ఆటో ఢీకొట్టుకున్నాయి. ములుగులో మినరల్ వాటర్ సప్లై చేసే ఆటో ఏరియా ఆస్పత్రి వద్దకు రాగా ములుగు నుంచి హన్మకొండ వైపునకు వెళ్తున్న కారు అదుపు తప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తోపాటు కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి రోడ్డుపై నుంచి వాహనాలను క్లియర్ చేశారు.

## గ్రూప్- 3 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**

**కొత్తగూడెం, నవంబర్ 13, మహా:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్ 3 పరీక్షను పకడ్బందీగా, ఎలాంటి సమస్యలకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17, 18 తేదీలలో జరిగే పరీక్షలకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 39 కేంద్రాలలో 13478 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరిండెంట్స్ 39 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 39, ఫ్లయింగ్ స్క్వాడ్ 12, అభ్యర్థులను గుర్తించుటకు గాను 148 మంది అధికారులు, రూట్ ఆఫీసర్లు 12, అబ్జర్వర్లు 40 మంది.. వీరు కాక స్టేట్ నుండి కూడా అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ప్రతీ కేంద్రంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. అన్ని కేంద్రాలను పోలీసు అధికారులు ముందస్తుగా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. కేంద్రానికి ప్రహారీ గోడ లేనట్లయితే అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటుతోపాటు బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించేముందు వారిని క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని, మగ, ఆడ అభ్యర్థులను విడివిడిగా తనిఖీ చేయాలని అన్నారు.

# బొగ్గు టిప్పర్లు కాదు.. మృత్యు శకటాలు

## సామర్థ్యానికి మించి అధికలోడు.. రక్త మోడుతున్న రహదారులు

### భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు.. నిద్ర నటిస్తున్న సంబంధిత శాఖల అధికారులు

**మణుగూరు, నవంబర్ 11, మహా:** మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు బొగ్గును సరఫరా చేసే లారీలు నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో రహదారులపై అధిక వేగంతో వెళ్తున్నాయి. దీంతో ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు బెంబేలెత్తి హడలిపోతున్నారు. మణుగూరు ఓసీ, ఓసీ 2 నుంచి బొగ్గును బీటీపీఎస్‌కు బొగ్గు లారీలను డ్రైవర్లు రేసుగుర్రాల్లా మాదిరిగా నడుపుతున్నారు. మణుగూరు నుంచి బీటీపీఎస్‌కు వెళ్లే లారీలు ట్రిప్పుల లెక్కన నడుస్తుండటంతో ఈ బండ్లను నడిపే డ్రైవర్ల వేగానికి అడ్డూ అదుపు లేకుండాపోతోంది. కనీస నిబంధనలు పాటించకుండా, అతివేగంగా వెళుతున్న లారీల నుంచి వెలువడే కాలుష్యంతో ఈ ప్రాంతమంతా బొగ్గుమయంగా మారడం ఒకటైతే, వీటి వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే దిక్కులేదని స్థానికులు వాపోతున్నారు. లారీల దూకుడు రోజురోజుకు పెరిగిపోతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు.





**ప్రజల ప్రాణాలను హరిస్తున్న లారీలు**

ప్రధానంగా మణుగూరు నుండి భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గును సరఫరా చేసే లారీల దూకుడు నిత్యం ప్రజలకు హైరానాకు గురిచేస్తోంది. బొగ్గు లారీల వలన ప్రధానంగా రోడ్లు ధ్వంసం అవ్వడం, విపరీతంగా కాలుష్యం, ప్రధాన రహదారిపై బొగ్గు వెదజల్లే విధంగా సామర్థ్యానికి మించి బొగ్గును రవాణా చేసే లారీల ద్వారా, ప్రమాదాలు ఇక్కడ సర్వ సాదారణంగా మారిపోయాయి. ప్రతి రోజూ వందలాది ఇసుక, బొగ్గు లారీలు అతివేగంతో ప్రయాణిస్తూ నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వాహనదారులను బెంబేలెత్తిస్తూ ప్రాణాలను హరిస్తున్నారు. దీంతో వివిధ ప్రమాదాలలో చాలా కుటుంబాలు ప్రమాదాల బారినపడి రోడ్డున పడుతున్నాయి. లారీల అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక లోడుతో వెళ్లడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. మణుగూరు బొగ్గు గనుల నుంచి రాత్రింబవళ్లు భారీ వాహనాల్లో బొగ్గు భద్రాద్రి పవర్ ప్లాంట్ కు తరలిస్తున్నారు. దీనికి తోడు ఇసుక క్వారీల నుంచి ఇసుకను లారీల్లో హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజుకు దాదాపు వందలాదిగా లారీలు అధిక లోడు, అతివేగంతో రాకపోకలు సాగిస్తూ ప్రయాణికుల పాలిట మృత్యు శకటాల్లా తయారవుతున్నాయి. దీంతో ప్రమాదాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.

నిబంధనలకు విరుద్ధంగా పైన పరదాలు లేకుండా వెళుతున్న బొగ్గు లారీల ద్వారా కింద పడే బొగ్గు పెళ్లల పైనుంచి భారీ లోడులతో లారీలు వెళ్లడంతో ఆ బొగ్గు చూర బూడిదగా మారి విపరీతమైన దుమ్ము, ధూళితో ఈ మార్గమంతా కాలుష్య కారకంగా మారుతోంది. కాలుష్యంతోపాటు ఈ రోడ్డంతా సన్నని బొగ్గు చూరతో నిండటంతో ద్విచక్రవాహనాలు స్కిడ్ అయి జారి పడుతున్నాయి. లారీలపై టార్పాలిన్లు సరిగ్గా కట్టకపోవడం, సామర్థ్యానికి మించి అధిక లోడుతో బొగ్గు లారీలు శరవేగంగా దూసుకెళ్లిన ఘటనలలో అనేకమంది మృత్యువాత పడ్డ సందర్భాలు అనేకం ఉన్నాయి. మూగజీవాల ప్రాణాలు సైతం గాలిలో కలిసిపోయాయి. ఇలాంటి ఘటనలు ఈ మార్గంలో షరామామూ లేనని, అయినా అధికారులు, నేతలెవరికీ పట్టడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అడ్రస్ లేని ఆర్టీఏ అధికారులు**

నిత్యం లారీలతో ప్రమాదాలు జరుగుతున్నా ఆర్టీఏ అధికారులు కనీసం తనిఖీలు చేపట్టక పోవడంపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్టీఏ అధికారులు రారు..చూడరు అన్న చందంగా వ్యవహరిస్తున్నారని, భారీ వాహనాల, లారీలు, ఫిట్‌నెస్, ఆర్సీ, పర్మిట్, ఫైర్ ఎగ్జిట్‌తోపాటు ఫస్ట్ ఎయిడ్ కిట్ తనిఖీలను ఆ శాఖ అధికారులు మరిచారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు నిరంతరం డ్రైవర్లకు కౌన్సిలింగ్, మద్యం తాగి నడపకుండా శ్వాస పరీక్షలు చేపట్టాల్సిన అవసరం ఉందనీ, రహదారిపై ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులతోపాటు సంబంధిత శాఖల అధికారులు స్పందించి, బొగ్గు లారీలతో ఉత్పన్నమయ్యే కాలుష్యంతోపాటు ఇతరత్రా సమస్యలను పరిష్కరించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# గణపతి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



**ఖమ్మం అర్బన్, మహా:** రామన్నపేటలోని మారుతీ నగర్ లో స్వయంభు శ్రీ విజయ గణపతి మందిరం నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రూ. 50 వేల విరాళం ఇచ్చి తన భక్తి భావాన్ని చాటుకున్నారు. బుధవారం శ్రీ విజయ గణపతి మందిరం శంకుస్థాపన సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులకు రూ. 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని, విఘ్నాలు తొలగించే ఆ వినాయక ఆలయ నిర్మాణానికి తన వంతుగా సాయం చేసే అవకాశం రావడం అదృష్టమని అన్నారు. భవిష్యత్తులోనూ తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దిద్దుపూడి వెంకటేశ్వరరావు, నిరంజన్, నాయకులు నరేష్, సుదీర్, శ్రీనివాసరావు, వాస్తు సిద్ధాంతి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీకి నివాళులర్పించిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం , నవంబర్ 13, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి దివంగత కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు. సుప్రసిద్ధ కవి, రచయిత కాళోజీ 22వ వర్ధంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆయన చిత్రపటానికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, జగదీష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీలు బాల్క సుమన్, రావుల చంద్రశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కే ప్రభాకర్ తదితర ప్రముఖులతో కలిసి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కోతి కిశోర్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, తుంగబాలు తదితరులు కాళోజీకి నివాళులర్పించారు.

# రోగులను ఆప్యాయంగా పలకరించండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయ భాయ్

**ఖమ్మం సిటీ, నవంబర్ 13, మహా:** రోగులను ఆప్యాయతగా పలకరించి సరైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయభాయ్ అన్నారు. బుధవారం ఖమ్మం మామిళ్ళగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించి అమలవుతున్న ఆరోగ్య సేవలను, ఫార్మసీ, ల్యాబ్ , వాక్సిన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యం వహించరాదనీ అన్నారు. ముఖ్యంగా మాతా శిశు సంక్షేమం, అసంక్రమణ వ్యాధులు నియంత్రించే కార్యక్రమం, చిన్న పిల్లలు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాల సేవలు ప్రజలకు అందించాలని, అందించిన సేవలను ఎప్పటికప్పుడు హెచ్ ఎం ఐఎస్ నందు అప్‌డేట్ చేయాలని చెప్పారు. తదనంతరం ఎదులాపురం హెల్త్ సబ్ సెంటర్ మరియు అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ జరుగుతున్న




ఇమ్యూనైజషన్ కార్యక్రమాన్ని పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. వాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటైన్ తోపాటు అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న డైట్ ను కూడా పరిశీలించి, పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాగే వారికీ అందిస్తున్న డైట్, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం గురించి స్థానిక ఏఎన్ఎం సహకారం తీసుకొని సేవలు అందించే క్రమంలో సహకారన్ని అందించాలని చెప్పారు.

# నేటి తరానికి కాళోజీ పోరాటపటిమ స్ఫూర్తి

## మాజీ ఎంపీ నామా

**ఖమ్మం సిటీ, నవంబర్ 13, మహా:** తెలంగాణ సంస్కృతి, సాహిత్య చరిత్రలో చిరస్మరణీయమైన కవి, రచయిత, ఉద్యమకారుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆయన సేవలను స్మరించుకుంటూ బుధవారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని భావితరాలకు పోరాట స్ఫూర్తిని నింపారని, తెలంగాణ ప్రజల మనసు గెలుచుకున్న మహామనిషి కాళోజీ అని, జీవితమంతా ప్రజా సంక్షేమానికే అంకితమయి, నిరంతరం తెలంగాణ సాధన కోసం తపించారన్నారు. ఆయన రచనల ద్వారా మనకు అందించిన సందేశం అనితర సాధ్యమని, ఆయన జీవితమంతా స్ఫూర్తి కలిగించేదన్నారు. కాళోజీ ప్రజల బాధలను అక్షరాల్లో ప్రతిబింబించి సామాజిక స్పృహకు నాంది పలికారని, కాళోజీ కవిత్వం, ఉద్యమ స్ఫూర్తి నేటితరం యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని నామా నాగేశ్వర రావు తెలిపారు. ఆయన రచనలు సామాన్య జనానికి ఆశ్రయంగా, ఉద్యమకారులకు ధైర్యంగా నిలిచాయన్నారు. ఆయన చూపించిన ప్రజాస్వామ్య విలువలు, సమానత్వ దృక్పథం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయి అని కొనియాడారు. తెలంగాణ భాష, సంస్కృతి, ఆచారాలు కాళోజీ కలంలో వెలుగొందాయిని, ప్రజాస్వామ్య లక్ష్యాల సాధన కోసం ఆయన చేసిన తపన అనిర్వచనీయమైందన్నారు. ఆయన కవిత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తూ, తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత కాళోజీదే అని ఆయన పేర్కొన్నారు. కాళోజీ రచనలు భావి తరాలకు స్ఫూర్తి దాయకమని, ఆయన చూపిన సత్యం, ధైర్యం, సమానత్వం పట్ల ప్రేమ ఇవన్నీ తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టారని, వరంగల్‌లో కాళోజీ కళా కేంద్రాన్ని నిర్మించినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.



# ఎంపీ వద్దిరాజు పెళ్లి కూతురుకు పట్టు వస్త్రాలు బహూకరణ

**ఖమ్మం సిటీ, నవంబర్ 13, మహా:** పెళ్లి కూతురు శ్రీకవితకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పట్టు చీర బహూకరించి తన ఆశీస్సులు అందజేశారు. ఖమ్మంకు చెందిన ప్రముఖ విద్యావేత్త పారుపల్లి ఉషాకిరణ్ కుమార్‌విజయలక్ష్మీల ఏకైక కూతురు శ్రీకవిత వివాహం ఎర్రా ఉమానాథ్‌మాధురిల కుమారుడు మహనిష్ తో గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్టులోని అన్వయ కన్వెన్షన్ హాలులో బుధవారం రాత్రి జరుగుతుంది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పెళ్లి కూతురు శ్రీకవిత, ఆమె తల్లిదండ్రులు ఉషాకిరణ్ కుమార్‌విజయలక్ష్మీలకు పట్టు వస్త్రాలు బహూకరించారు.




# కొడంగల్ మాజీ ఎమ్మెల్యే అరెస్టును ఖండించిన ఎమ్మెల్సీ తాతా మధు


**ఖమ్మం సిటీ, నవంబర్ 13, మహా:** కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అక్రమ అరెస్టును ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఖండించారు. అమాయక గిరిజన బిడ్డల భూములు ఫార్మా కంపెనీల పేరుతో స్వంత అల్లుడి కోసం లూటికితెగబడ్డ రెవంతరెడ్డి అక్రమాలకు వ్యతిరేకంగా గళమెత్తిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికచర్య అన్నారు. ఫార్మా ఇండస్ట్రీ భూసేకరణను వెంటనే నిలిపివేసి అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిని, అమాయక రైతులని భేషరతుగా విడుదల చేయాలన్నారు. కొడంగల్ ప్రాంత గిరిజన బిడ్డలపై పోలీసులతో రేవంత్ సర్కార్ చేస్తున్న దమనకాండను మేధావులు, ప్రజాస్వామికవాదులు ఖండించాలన్నారు.



# ములుగులో కనిపించని ఫ్లాట్ ఫామ్స్

### వ్యాపార కేంద్రాలుగా మారిన వైనం.. బాటసారులకు ఇబ్బందులు.. చోద్యం చూస్తున్న అధికారులు





**ములుగు ప్రతినిధి, మహా:** ములుగులో జాతీయ రహదారికి ఇరువైపుల నిర్మించిన ఫ్లాట్ ఫామ్స్ కనిపించడంలేదని బాటసారులు పేర్కొంటున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ములుగులో నూతనంగా నిర్మించిన నాలుగు లైన్ల విస్తరణ చేపట్టిన అధికారులు ఫ్లాట్ ఫామ్స్ నిర్మాణాలు చేపట్టగా అవి బాటసారులకు కాకుండా వ్యాపారస్తులకు మాత్రమే అనుకూలంగా మారుతున్నాయి. ఎన్ హెచ్ 163కి ఇరువైపుల సుమారు కిలోమీటరు మేరా కాలినడకన వచ్చేవారికి అనుకూలంగా నిర్మించిన ఫ్లాట్ ఫారంకు అడ్డుగా వ్యాపారస్తులు వారి వస్తువులు, వాహనాలు పెట్టుకోవడంతో బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు జీపీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు. ములుగులోని స్టార్ ఆస్పత్రి మొదలు మస్జిద్, బస్టాండ్, పోలీస్ స్టేషన్, కోర్టు, తదితర ప్రాంతాల వరకు రోడ్డుకు ఇరువైపులా ఇదే దుస్థితి నెలకొంది. ఫ్లాట్ ఫామ్స్‌లను ఆక్రమించుకొని వ్యాపార వస్తువులు పెట్టుకున్నవారిపై జీపీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక్కోచోట నడవడానికి కూడా వీలు లేకుండా చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ సైతం పలుమార్లు కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసినా కూడా స్పందన లేకపోవడంతో పలువురు మీడియాకు తమ సమస్యను విన్నవించారు. జిల్లా పాలనాధికారులు, జీపీ అధికారులు స్పందించి ఫ్లాట్ ఫామ్స్‌లను కేవలం బాటసారులకు మాత్రమే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వ్యాపారస్థులకు హెచ్చరికలు జారీ చేసి జరిమానా విధించాలని కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఎం పార్టీ కీలకపాత్ర

## సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**ఖమ్మం అర్బన్, నవంబర్ 13, మహా:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం నిరాటంకంగా పోరాడుతుందని జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం 3 టౌన్ సీపీఎం పార్టీ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం 31వ డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి అధ్యక్షతన స్థానిక గుమస్తాల సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా సభ్యులు వై విక్రం, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు వాజేనపల్లి శ్రీనివాసరావు, ఎస్ కే సైదులు, వెల్లంపల్లి వెంకట్రావు, పత్తిపాక నాగ సులోచన, శీలం వీరబాబు, ఎస్.కె ఇమామ్ పాల్గొన్నారు.

# ప్రజలకు సేవాభావంతో వైద్యం అందించాలి

### బాధ్యతగా పనిచేయాలి.. తెలంగాణ వైద్యవిధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్

**ములుగు జిల్లా ప్రతినిధి, మహా:** ఆరోగ్య సిబ్బంది, వైద్యులు సేవాభావంతో పనిచేయాలని, భారంగా ఉన్నా బాధ్యతగా పనిచేయాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్, పరిశీలకులు డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య ఆసుపత్రుల పనితీరు పరిశీలకుడిగా ములుగుకు వచ్చిన డాక్టర్ అజయ్ కుమార్ ఏరియా ఆస్పత్రి, ములుగు మెడికల్ కాజేజీ, ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి, ఆత్మకూరు, గోవిందరావుపేట, పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ములుగు, ఏటూరునాగారం ఆసుపత్రులలో అన్ని వార్డులు తిరిగి పేషెంటు, వారి బంధువులను వైద్యసేవలు, భోజన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడిన కమిషనర్ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది ప్రజల కోసం పని చేయాలని, పని భారం ఉన్నా కూడా బాధ్యత మరువకూడదన్నారు. సేవే జీవిత లక్ష్యంగా పని చేయాలని సూచించారు. మందులు నిరంతరాయంగా సరఫరా కావడానికి, సిబ్బంది కొరత తీర్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్, ఆర్ఎంవో ప్రవీణ్ రెడ్డి, నాగారం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, వైద్యులు రఘు, చంద్రశేఖర్, వినయ్, భిక్షపతి రావు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ములుగులో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

## ఎస్పీకి బీఆర్ఎస్ నాయకుల వినతి

**ములుగు జిల్లా ప్రతినిధి, మహా:** ములుగు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగల మహేష్, మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, ఆరెందుల కుమారస్వామి అన్నారు. ఈ మేరకు బుధవారం ములుగు ఎస్పీ డాక్టర్ పి. శబరీష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇసుక లారీలు మితిమీరిన వేగంతో వస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇసుక లారీలను నియంత్రించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఎస్పీని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ డాక్టర్ శబరీష్ అధికారులతో చర్చించి త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



# భారత స్టాక్ మార్కెట్లు క్రాష్..

## 984 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..



**మహా, బిజినెస్:** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఒక దశలో 1000 పాయింట్లు, నిఫ్టీ 300 పాయింట్లకుపైగా పతనమయ్యాయి. గ్లోబల్ మార్కెట్‌లో ప్రతికూల పవనాలు, త్రైమాసిక ఫలితాల్లో కార్పొరేట్ కంపెనీల ఆదాయం తగ్గడం, విదేశీ నిధుల తరలింపు తదితర కారణాలతో మార్కెట్లు బుధవారం కుదేలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,495.53 పాయింట్లు, నిఫ్టీ 23,822.45 వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. సెన్సెక్స్ చివరకు 984.23 పాయింట్ల నష్టంతో 77,690.95 వద్ద ముగిసింది. నిఫ్టీ 324.40 పాయింట్లు పతనమై.. 23,559.05 వద్ద ముగిసింది. నిఫ్టీలో హీరో మోటోకార్ప్, హిందాల్కో, టాటా స్టీల్, ఎంఅండ్ఎం, ఐషర్ మోటార్స్ నష్టాల్లో కొనసాగగా.. ఎన్‌టీపీసీ, బ్రిటానియా ఇండస్ట్రీస్, హెచ్‌యుఎల్, టాటా మోటార్స్ లాభపడ్డాయి.

ఆటో, క్యాపిటల్ గూడ్స్, మెటల్, రియల్టీ, పవర్ మీడియా రెండు, మూడుశాతం పతనం కాగా.. అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2.7 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3శాతం క్షీణించాయి. ఇదిలా ఉండగా.. ద్రవ్యోల్బణం పెరగంతో మార్కెట్ సెంటిమెంట్‌పై తీవ్ర ప్రభావం చూపిందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. భారత్‌దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 6.21శాతానికి పెరిగింది. సెప్టెంబర్‌లో 5.49శాతంగా నమోదైంది. 14 నెలల గరిష్ఠానికి పెరగడంతో మదుపరుల సెంటిమెంట్ దెబ్బతింది. ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ అప్పర్ టాలరెన్స్ లెవెల్ కంటే ఎక్కువ. ఈ క్రమంలో మదుపరుల సెంటిమెంట్ దెబ్బతినడంతోపాటు డిసెంబర్‌లో జరిగే ద్రవ్య విధాన సమీక్షలో ఆర్‌బీఐ వడ్డీ రేట్లలో కోత విధించవచ్చన్న అంచనాలపై నీళ్లుచల్లినట్లయ్యింది.

# స్ట్రింగ్ మెటావర్స్ ఆకర్షణీయం

STRING METAVERSE

**హైదరాబాద్:** ప్రముఖ టెక్నాలజీ సంస్థ స్ట్రింగ్ మెటావర్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ.137. 82 కోట్ల ఆదాయంపై రూ.12.13 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో సంతోష్ అల్లూరి మాట్లాడుతూ..కృత్రిమ మేధస్సు, బ్లాక్‌చెయిన్ కామర్స్ విభాగాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో వచ్చేమూడేండ్లకాలంలో 100 శాతం వరకు వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా టెక్నాలాజికల్ అడ్వాన్స్‌మెంట్స్, వ్యూహాత్మక భాగస్వాములతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంస్థకు అంతర్జాతీయంగా 20 లక్షల మంది యాక్టివ్ గేమింగ్ యూజర్లు ఉన్నారు.



# స్టాక్ మార్కెట్లు నేలచూపులు

**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనుకావడంతోపాటు దేశీయంగా బ్యాంకింగ్, పవర్, వాహన రంగ షేర్లు క్రయ విక్రయాలు జోరుగాసాగడంతో సూచీలు ఒక్క శాతానికి పైగా నష్టపోయాయి. వరుసగా ఐదు రోజులుగా భారీగా లాభపడిన సూచీలు మంగళవారం అంతే వేగంతో నష్టపోయాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలకు మధ్యాహ్నం తర్వాత అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలవైపు నడిపించాయి. ఇంట్రాడేలో 950 పాయింట్ల స్థాయిలో నష్టపోయిన సెన్సెక్స్ చివరకు 820.97 పాయింట్లు లేదా 1.03 శాతం కోల్పోయి 78,675 వద్దస్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 257.85 పాయింట్లు లేదా 1.07 శాతం కోల్పోయి 23,883.45 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లు భారీ నష్టపోవడంతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల విలువ రూ.5,29,525.42 కోట్లు కరిగిపోయి రూ.4,37,24, 546.57 కోట్లు (5.18 ట్రిలియన్ డాలర్లు)కు పడిపోయింది.

# హైదరాబాద్‌లో గ్లోబల్ లాజిక్ సెంటర్



**మహా, హైదరాబాద్:** హిటాచీ గ్రూపునకు చెందిన డిజిటల్ ఇంజినీరింగ్ సంస్థ గ్లోబల్‌లాజిక్..హైదరాబాద్‌లో నూతన డెలివరీ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. 600 మంది ఇంజినీర్లు కెపాసిటీ సామర్థ్యం కలిగిన ఈ డెలివరీ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఐటీ హబ్‌గా కొనసాగుతున్న హైదరాబాద్‌లోకి మరో గ్లోబల్ సంస్థ డెలివరీ సెంటర్‌ను ప్రారంభించిందని, తెలంగాణకు ఇది మరో మైలురాయి వంటిదని, డిజిటల్ ఇన్నోవేషన్, ట్రాన్స్‌ఫర్మేషన్‌లో గ్లోబల్ లీడర్‌గా రాష్ట్రం ఎదుగుతున్నదన్నారు. ప్రస్తుతం నగరంలో 220 జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు) ఉన్నాయన్నారు. వచ్చే మూడేండ్లకాలంలో ఈ డెలివరీ సెంటర్ సామర్థ్యం 2 వేలకు పెంచుకోనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# భెల్ చేతికి టీఎస్‌టీపీపీ ప్రాజెక్ట్

**మహా, న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ ఇంజినీరింగ్ దిగ్గజం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఈఎల్ లేదా భెల్)కు జాతీయ బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి సంస్థ (ఎన్టీపీసీ) నుంచి తెలంగాణ ప్రాజెక్టు దక్కింది. 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న తెలంగాణ సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ (టీఎస్‌టీపీపీ) ఏర్పాటులో ఎన్టీపీసీతో కలిసి పనిచేయబోతున్నట్టు మంగళవారం ఓ ప్రకటనలో భెల్ తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం నిర్వహించిన బిడ్డింగ్‌లో బీహెచ్‌ఈఎల్ అగ్రభాగాన నిలిచి విజయం సాధించింది. కాగా, ఎన్టీపీసీతో కుదిరిన ఒప్పందం కింద ప్లాంట్ డిజైన్, ఇంజినీరింగ్, నిర్మాణ తదితర పనులను భెల్ అందిస్తుంది. ఇప్పటికే ప్రధాన ప్లాంట్ నిర్మాణం కోసం కనీస ఇంజినీరింగ్ పనుల్ని మొదలు పెట్టాలంటూ ఎన్టీపీసీ నుంచి లిమిటెడ్ నోటీస్ టు ప్రొసీడ్ (ఎల్‌ఎన్‌టీపీ)ను సైతం భెల్ అందుకున్నది. ఇదిలావుంటే 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 3 ప్లాంట్లతో ఈ రెండో దశ ప్రాజెక్టు రూపుదిద్దుకోనున్నది. మొత్తం 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో తొలి దశ కింద రెండు 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్లాంట్లున్నాయి. వీటిలో ప్రస్తుతం ఉత్పత్తి కూడా జరుగుతున్నది. కాగా, రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం పూర్తిగా తెలంగాణ అవసరాల కోసం ఈ 4వేల మెగావాట్ల ప్రాజెక్టును కేటాయించారు.



# దేశం-విదేశం NATIONAL NEWS





# ఈనెల 16 నుంచి మూడు దేశాల పర్యటనకు వెళ్లనున్న మోదీ..

## 56 ఏళ్ల తర్వాత గయానాకు భారత ప్రధాని

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నవంబర్ 16 నుంచి 21 వరకూ రెండు ఖండాల్లోని మూడు దేశాల పర్యటనకు వెళ్లనున్నారు. ఆఫ్రికా ఖండంలోని నైజీరియాతో పాటు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్, గయానా దేశాలను సందర్శించనున్నారు.

మోదీ ముందుగా నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానం మేరకు ఈనెల 16 - 17 తేదీల్లో నైజీరియాలో పర్యటిస్తారు. 17 ఏళ్లలో భారత ప్రధాని నైజీరియాలో పర్యటించడం ఇదే తొలిసారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించడంతోపాటు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. పర్యటనలో భాగంగా నైజీరియాలోని భారతీయుల్ని ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

నైజీరియా పర్యటనను ముగించుకొని ప్రధాని బ్రెజిల్ (Brazil) పర్యటనకు వెళ్లనున్నారు. నవంబర్ 18, 19 తేదీల్లో బ్రెజిల్‌లోని రియోడి జనీరో నగరంలో జరగనున్న జీ20 సదస్సులో (G20 Summit) ప్రధాని మోదీ పాల్గొంటారు. గతేడాది జీ20 సదస్సును భారత్ విజయవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆ సదస్సుకు బ్రెజిల్ వేదికైంది. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిస్ ఇనాసియో లులా డా సిల్వా ఆధ్వర్యంలో నిర్వహించే G20 సమ్మిట్‌లో ప్రధాని పాల్గొంటారు. ఈ సమ్మిట్‌లో పలువురు ప్రపంచ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నారు.

బ్రెజిల్ పర్యటన ముగించుకొని ప్రధాని మోదీ గయానాకు వెళ్లనున్నారు. గయానీస్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ ఆహ్వానం మేరకు గయానాలో పర్యటించనున్నారు. 56 ఏళ్ల తర్వాత (1968 తర్వాత) భారత ప్రధాని ఒకరు గయానాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో గయానా అధ్యక్షుడు మొహమ్మద్ అలీతో మోదీ చర్చలు జరపనున్నారు. ఇతర సీనియర్ నాయకులతోనూ సమావేశంకానున్నారు. గయానా పార్లమెంట్‌లోనూ ప్రసంగించనున్నారు. అదేవిధంగా భారతీయ ప్రవాసుల సమావేశంలోనూ మోదీ ప్రసంగిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇక్కడ జరిగే రెండవ CARICOMఇండియా సమ్మిట్‌లో కూడా మోదీ పాల్గొంటారని తెలిపింది. CARICOM సభ్యదేశాల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తారు.

# ఖలిస్తానీ నేత బెదిరింపు..

## అయోధ్య రామమందిరంలో భద్రత పెంపు



**మహా, అయోధ్య:** అయోధ్య రామాలయంపై దాడి చేస్తామని ఖలిస్తానీ నేత పన్నున్ బెదిరించారు. గురుపత్వంత్ సింగ్ పన్నున్ మంగళవారం ఓ వీడియో మెసేజ్‌లో ఆ వార్నింగ్ ఇచ్చాడు. దీంతో రామ మందిరం చుట్టూ భద్రతను పెంచేశారు. నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్ సంస్థ వ్యవస్థాపకుడైన పన్నున్.. నవంబర్ 16 లేదా 17వ తేదీన రామ మందిరంలో రక్తపాతం సృష్టించనున్నట్లు వార్నింగ్ ఇచ్చారు. నవంబర్ 18వ తేదీన రామ్ వివాహ్ ఉత్సవం జరగనున్నది. ఆ ఉత్సవానికి సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరుకానున్నారు. పన్నున్ బెదిరింపు తర్వాత అయోధ్యను శత్రుదుర్భేధ్యంగా తయారు చేశారు. భద్రతను పెంచారు. భారీ సంఖ్యలో సీసీటీవీలను అమర్చారు. డ్రోన్ కెమెరాలను కూడా వాడుతున్నారు. రామ జన్మభూమి కాంప్లెక్స్ చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు.


# ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ..

## ఐక్యూఎయిర్ జాబితాలో మరో రెండు భారతీయ నగరాలు..!




**మహా:** భారత్‌లోని పలు నగరాల్లో కాలుష్యం పెరుగుతున్నది. ఇప్పటికే దేశ రాజధాని న్యూఢిల్లీ కాలుష్యం కోరల్లో చిక్కుకున్నది. ఫలితంగా జనం శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీతోపాటు మరో రెండు నగరాల్లోనూ కాలుష్యం పెరుగుతున్నది. ఈ నగరాల్లో కోల్‌కతా, ముంబయి నగరాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 121 కాలుష్య దేశాల జాబితాలో ఈ మూడు నగరాలు చోటు దక్కించుకున్నాయి. స్విస్ సంస్థ ఐక్యూఎయిర్ కాలుష్య నగరాల జాబితాను బుధవారం విడుదల చేసింది. ఈ జాబితాలో 515 గాలి నాణ్యత సూచీ (AQI)తో ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ నిలిచింది. ఆ తర్వాతి స్థానంలో పాకిస్థాన్‌లోని లాహోర్ నిలిచింది. సాధారణంగా కాలుష్య స్థాయిని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ రూపంలో కొలుస్తుంటారు. ప్రమాణాల ప్రకారం.. 050 మధ్య ఏక్యూఐ నమోదైతే.. గాలి నాణ్యత బాగుందని పేర్కొంటారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 151 నుంచి 200 మధ్య ఉన్నట్లు గుర్తించినట్లయితే ప్రమాదకర స్థితికి కాలుష్యం చేరుకుందని పేర్కొంటారు. ప్రమాదకరం. 201300గా గుర్తించినట్లయితే చాలా ప్రమాదకర స్థితికి చేరుకుందని.. 301 కంటే ఎక్కువగా నమోదైతే.. అత్యంత ప్రమాదకరంగా ఉన్నట్లు నిర్ధారిస్తారు. ఈ కాలుష్య నగరాల జాబితాలో ముంబయి నగరం 158 గాలి నాణ్యత సూచీతో 10వ స్థానంలో ఉన్నది. ఆ తర్వాత 136 ఏక్యూఐతో కోల్‌కతా ఆ తర్వాతి స్థానంలో ఉన్నది. స్విస్ సంస్థ జాబితాలో 432 ఏక్యూఐతో లాహోర్ రెండోవ స్థానంలో ఉండగా.. కరాచీ నగరం 147 ఏక్యూఐతో 14వ స్థానంలో ఉన్నది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోకు చెందిన కిన్షాసా కాలుష్య నగరాల్లో మూడో స్థానంలో నిలిచింది. ఈజిప్ట్‌కి చెందిన కైరో 184 ఏక్యూఐతో నాలుగో స్థానంలో నిలిచింది. వియత్నాం రాజధాని హనోయి ఐదో స్థానంలో ఉన్నది. ఇక్కడ ఏక్యూఐ 168గా ఉన్నది. ఖతార్‌లోని దోహా నగరం ర్యాంకింగ్‌లో ఆరో స్థానంలో ఉంది. సౌదీ అరేబియాకు చెందిన రియాద్ 7వ స్థానం, మంగోలియాలోని ఉలాన్‌బాటర్ 9వ స్థానం, బంగ్లాదేశ్ రాజధాని ఢాకా 17వ స్థానంలో ఉన్నది.

# కశ్మీర్ లోయను వణికించిన భారీ భూకంపం



**మహా, కశ్మీర్:** కశ్మీర్ లోయలో భారీ భూకంపం సంభవించింది. బుధవారం ఉదయం 10:43 ప్రాంతంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.2గా నమోదైనట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం.. భూకంపం తీవ్రత 5.1గా ఉంది. అయితే, పాకిస్థాన్ వాతావరణ విభాగం దానిని 5.3 తీవ్రతగా నివేదించింది. భూకంపం కేంద్రం ఆఫ్ఘానిస్థాన్‌లోని హిందూకుష్ పర్వత ప్రాంతంలో గుర్తించినట్లు ఇస్లామాబాద్‌లోని నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ తెలిపింది. భూమికి 220 కిలోమీటర్ల లోతులో ఇది కేంద్రీకృతమై ఉన్నట్లు తెలిపింది. ఈ భూకంపం ధాటికి లోయలోని పలుచోట్ల ప్రకంపనలు వచ్చాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కశ్మీర్ లోయతోపాటు పాకిస్థాన్‌లోని ఖైబర్‌ఫంక్తుఖ్వా, ఇస్లామాబాద్, పంజాబ్‌లోని వివిధ ప్రాంతాల్లో ప్రకంపనలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ భూకంపం ధాటికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు.



## భార్య సాక్షితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ధోనీ..

**మహా, జార్ఖండ్:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మిస్టర్ కూల్ ఎంఎస్ ధోని జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. భార్య సాక్షి తో కలిసి రాంచి లోని ఓ పోలింగ్ బూత్‌కు వచ్చిన ధోని ఓటు వేశారు. దంపతులిద్దరూ ఓటు వేసి బయటికి వచ్చిన అనంతరం ధోనీ మీడియాతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

కాగా రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జార్ఖండ్‌లోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఇవాళ తొలి విడత పోలింగ్ జరుగుతోంది. ఈ నెల 20న రెండో విడత పోలింగ్ జరగనుంది. అదే రోజు మహారాష్ట్రలో కూడా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. మహారాష్ట్రలోని మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 23న రెండు రాష్ట్రాల్లో ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. కాగా, మహేంద్రసింగ్ ధోనీ దంపతులు రాంచిలో ఓటు వేసేందుకు రావడంతో వారిని చూసేందుకు అభిమానులు పోటీపడ్డారు. దాంతో సెక్యూరిటీ సిబ్బంది వారికి రక్షణ కవచంలా నిలిచి పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్లారు. ధోనీ దంపతులు ఓటు వేసేందుకు వచ్చిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు..

## ఢిల్లీ బౌలింగ్ కోచ్‌గా మునాఫ్



**మహా, న్యూఢిల్లీ:** ఢిల్లీ క్యాపిటల్స్ బౌలింగ్ కోచ్‌గా భారత మాజీ క్రికెటర్ మునాఫ్ పటేల్ ఎంపికయ్యాడు. రానున్న ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ జట్టుకు మునాఫ్ సేవలందించనున్నాడు. రికీ పాంటింగ్ స్థానంలో కొత్తగా వచ్చిన చీఫ్ కోచ్ హేమాంగ్ బదానీతో కలిసి పటేల్ పనిచేయనున్నాడు. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఈ 41 ఏండ్ల వెటరన్ బౌలర్ భారత్ 86 మ్యాచ్‌ల్లో 125 వికెట్లు పడగొట్టాడు. దీనికి తోడు 2011లో వన్డే ప్రపంచకప్ గెలిచిన టీమ్‌ఇండియాలో మునాఫ్ సభ్యుడు.

## ఓటమితో మొదలు



**టురిన్ (ఇటలీ):** భారత సీనియర్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్ ద్వయం అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) ఫైనల్స్‌ను ఓటమితో ఆరంభించింది. టురిన్‌లో జరుగుతున్న ఈ టోర్నీ గ్రూప్ దశలో భాగంగా మంగళవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో బోపన్న-ఎబ్డెన్ జోడీ.. 2-6, 3-6తో సిమోన్ బొలెల్లి-ఆండ్రియా వవసురి (ఇటలీ) చేతిలో పరాభవం ఎదుర్కొంది. మ్యాచ్‌లో ఇండో ఆస్ట్రేలియా జంట చేసిన రెండు డబుల్ ఫాల్ట్స్ కు మూల్యం చెల్లించుకోక తప్పలేదు. ఈ టోర్నీ తర్వాతి మ్యాచ్‌లో వాళ్లిద్దరూ.. బుధవారం మార్సెలో అరెవలో(ఎల్ సాల్వెడర్)-మేట్ పావిస్ (క్రొయేషియా)తో అమీతుమీ తేల్చుకోనున్నారు.

## పిల్లి హెయిర్ కటింగ్‌కు రూ.55 వేలు

### వసీం అక్రమ్‌కు వింత అనుభవం

**మహా, సిడ్నీ:** పాకిస్థాన్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్‌కు వింత అనుభవం ఎదురైంది. ఆయన ఎంతో ఇష్టంగా పెంచుకునే పిల్లికి కటింగ్ చేయించేందుకని ఆస్ట్రేలియాలో ఓ షాప్‌నకు వెళ్లగా అక్కడ బిల్లు చూసి అక్రమ్ అవాక్కవ్వక తప్పలేదు. పాకిస్థాన్, ఆస్ట్రేలియా మధ్య ఇటీవలే ముగిసిన వన్డే సిరీస్‌లో భాగంగా కామెంట్రీ విధులు నిర్వర్తిస్తుండగా అక్రమ్ మాట్లాడుతూ.. 'నేను నిన్న నా పిల్లికి హెయిర్ కట్ చేయించేందుకు వెళ్లాను. అందుకోసం వాళ్లు ఒక వెయ్యి ఆస్ట్రేలియన్ డాలర్లు చార్జ్ చేశారు. ఇదే పాకిస్థాన్‌లో అయితే 200 పిల్లులను కొనుక్కోవచ్చు' అని చెప్పిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.




## లడఖ్‌లో పారా స్పోర్ట్స్ సెంటర్

### ఆదిత్య మెహతా ఫౌండేషన్‌తో ఒప్పందం




**మహా, న్యూఢిల్లీ:** పారా స్పోర్ట్స్‌కు దేశంలో ఆదరణ అంతకంతకూ పెరుగుతున్నది. ఇటీవల పారిస్ పారాలింపిక్స్‌లో అథ్లెట్లు అంచనాలకు మించి రాణించిన నేపథ్యంలో మరింత ప్రాధాన్యం లభించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతం లేహ్(లడఖ్)లో పారా స్పోర్ట్స్ సెంటర్ ఏర్పాటు కాబోతున్నది. లాస్‌ఏంజిల్(2028) పారాలింపిక్స్ కోసం ఇక్కడ అథ్లెట్లకు అత్యుత్తమ శిక్షణ అందించనున్నారు. లెహ్‌లోని లడఖ్ అటామనాస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(ఎల్‌ఏహెచ్‌డీసీ).. హైదరాబాద్‌కు చెందిన ఆదిత్య మెహతా ఫౌండేషన్(ఏఎమ్‌ఎఫ్) మంగళవారం ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ కేంద్రంలో భారత్‌తో పాటు వివిధ దేశాలకు చెందిన పారా అథ్లెట్లు శిక్షణ పొందనున్నారు. ఇందులో పారా ఆర్చరీ, అథ్లెటిక్స్, వింటర్ గేమ్స్ సహా మొత్తం 20 క్రీడల్లో శిక్షణకే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఏహెచ్‌డీసీ సీఈసీ గైయాల్సన్, ఏఎమ్‌ఎఫ్ ప్రతినిధి ఆదిత్య పాల్గొన్నారు.



# సినిమా వార్తలు | MOVIE NEWS





## సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ సెట్స్‌పైకి వెళ్లేది అప్పడే..

## రికార్డ్ టైంలో షూటింగ్

గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్. కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్ధం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్థంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.



## బాహుబలిని పుష్ప 2 బీట్ చేయనుందా.?

ప్రస్తుతం పాన్ ఇండియా ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2. 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది ఈ చిత్రం. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా విడుదలకు ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. మరోవైపు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టీం కూడా ఫుల్ బిజీగా గడుపుతుంది. ఇప్పటికే ఇండియా వైడ్ భారీ ఈవెంట్‌లను ప్లాన్ చేసిన చిత్రబృందం బిహార్ రాజధాని పాట్నాలో పుష్ప 2 ట్రైలర్‌ను నవంబర్ 17న లాంఛ్ చేయనుంది.

ఇదిలావుంటే.. ఈ సినిమా సృష్టించే రికార్డులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఏమో ఈ సినిమా అమీర్‌ఖాన్ నటించిన దంగల్ రికార్డును బద్దలు గొడుతుందని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఈ మూవీ ప్రభాస్ ఆల్‌టైం రికార్డు ఉన్న బాహుబలి 2 సినిమా కలెక్షన్లను బద్దలు కొడుతుందని కామెంట్లు పెడుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే అల్లు అర్జున్ పుష్ప 2 సినిమాతో సరికొత్త రికార్డును సృష్టించనున్నాడు. ఎందుకంటే ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన దంగల్ (రూ.2100 కోట్లు) ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి 2(రూ.1800 కోట్లు) ఉంది. వీటి తర్వాత ఆర్‌ఆర్‌ఆర్(రూ.1300 కోట్లు), కేజీఎఫ్(రూ.1200 కోట్లు) చిత్రాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 చిత్రం ఇండియా వైడ్‌గా రూ.400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రంకు వచ్చిన పాపులారిటీ వలన ఇప్పుడు కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## పూజా కార్యక్రమాలతో జీపీఎల్ చిత్రం ప్రారంభం!



**సినిమా ప్రతినిధి, మహా:** అల్లు ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై లవ్ ఇన్వెస్టిగేషన్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాగా జి.పి.ఎల్. తెరకుక్కనున్నది. అల్లు లత ప్రెసెన్స్ తో అల్లు సాయి లక్ష్మణ్ నిర్మాతగా రావు జీఎం నాయుడు, డైరెక్టర్ గా పరిచయం కాబోతున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలను హైదరాబాద్ లో నిర్వహించారు. పవన్ శంకర్, తనికెళ్ళ భరణి, హెబ్బ పటేల్, బ్రహ్మాజీ, నవీన్ తోపాటు తదితరులు ఈ సినిమాలో పలు ముఖ్య పాత్రల్లో నటించనున్నారు. ఈ నెల 14 నుంచి మొదటి షెడ్యూల్ ప్రారంభం కానున్నది. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న నాయుడు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ అభిమానిగా తాను ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జి.పి.ఎల్ (గాడ్స్ ప్రీమియర్ లీగ్) టైటిల్ ఈ కథకు సరిగ్గా సరిపోతుందంటూ ఆయన ఆకాంక్షించారు. మనం ఏదైనా పైన ఉన్న భగవంతుడి ఆదేశాల మేరకు నడుస్తాము అనే పాయింట్ తో ఈ సినిమా కథాంశం ఉండబోతోందని ఆయన తెలిపారు. అనంతరం నిర్మాత అల్లు సాయి లక్ష్మణ్ మాట్లాడుతూ జి.పి.ఎల్ (గాడ్స్ ప్రీమియర్ లీగ్) మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఉంటుందన్నారు. లవ్, సస్పెన్స్ తో కూడిన ఈ సినిమా షూటింగ్ సింగల్ షెడ్యూల్ లో పూర్తి చేయబోతున్నామన్నారు.

## నా సినీ ప్రయాణంలో అదే అర్థం చేసుకున్నా..

### రష్మిక కీలక వ్యాఖ్యలు

ప్రస్తుతం తెలుగుతో పాటు హిందీలో కూడా వినూత్న కథాంశాల్లో నటించే అవకాశం లభిస్తున్నదని, తన కెరీర్‌లో ఇదొక కీలకమైన సమయమని వ్యాఖ్యానించింది రష్మిక మందన్న. స్క్రిప్ట్‌ల ఎంపిక విషయంలో తన అభిప్రాయాలు చాలా మారాయని, ఇప్పుడు సవాలుతో కూడిన పాత్రల కోసం ఎదురుచూస్తున్నానని పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'పాన్ ఇండియా నటిగా అన్ని భాషల వాళ్లను మెప్పించేలా కెరీర్‌ను ప్లాన్ చేసుకుంటున్నా. పుష్ప-2, హిందీలో 'ఛావా' వంటి చిత్రాలను ఓ సవాలుగా తీసుకున్నా. నటిగా నాలోని భిన్న కోణాల్ని ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నా. తెరపై చూసుకున్నప్పుడు నాకు నేనే సర్‌ప్రైజ్‌గా అనిపించాలి. అలాంటి పాత్రల్ని ఎంచుకుంటున్నా' అని చెప్పుకొచ్చింది. సోషల్‌మీడియాలో వచ్చే ట్రోలింగ్స్, వ్యక్తిగత విమర్శల గురించి మాట్లాడుతూ 'అనవసరమైన విషయాల మీద దృష్టి పెట్టి నాలోని ఎనర్జీని వృథా చేసుకోను. నేను ప్రతీ విషయంలో ఆశావహదృక్పథంతో ఉంటాను. సినీ రంగంలో సహనం అన్నింటికంటే చాలా ప్రధానమైనది. కాస్త ఓపిక పడితే చాలు ప్రతీకూల పరిస్థితులన్నీ సర్దుకుంటాయని ఈ ప్రయాణంలో అర్థం చేసుకున్నా' అని చెప్పింది. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగు, హిందీ భాషల్లో ఆరు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



## రామ్ గోపాల్ వర్మకు నోటీసులు అందజేసిన పోలీసులు



టాలీవుడ్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పోలీస్ స్టేషన్‌లో ఐటీ చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. కేసు విచారణను వేగవంతం చేసిన పోలీసులు హైదరాబాద్‌లోని వర్మ నివాసానికి చేరుకుని.. ఆర్జీవీ డెన్‌లో వర్మకు నోటీసులు అందజేశారు. ఈ నెల 19న మద్దిపాడు పీఎస్‌కు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.వ్యూహం సినిమా సమయంలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నారా బ్రాహ్మణిలను కించపరిచేలా రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్టలు పెట్టినందుకుగాను మద్దిపాడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ మేరకు మద్దిపాడు పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు.